# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
19-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక: 31

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


### రెండోవిడత రైతుభరోసా
## విడుదలకు సిద్ధం
#### 20న కాటారాం సభలో విడుదల చేయనున్న రేవంత్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రైతులకు ప్రభుత్వం శుభవార్త తెలిపింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న 'రైతు భరోసా'పథకం రెండో విడత నిధుల విడుదలకు



2,3లో




## హర్మూజ్‌పై మళ్లీ పీటముడి
#### మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటన

2లో

### పులి బయటకు వస్తే..
## ఎన్ని మేకలన మింగిందో చెబుతాం
#### ఎన్ని ఆవులను తిన్నదో బయటపెడతాం
#### కెసిఆర్ జగిత్యాల సభపై పిసిసి చీఫ్ సెటైర్లు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పులి బయటకు వస్తే సంగతి చెబుతామని పరోక్షంగా కెసిఆర్ ను ఉద్దేశించి టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ హెచ్చరించారు. పులి ఎన్ని మేకలు తిన్నదో చెబుతామని..



### మహిళా బిల్లు అడ్డుకోవడం
## ముమ్మాటికి భ్రూణహత్యే
#### కాంగ్రెస్,ఎస్పీ, తృణమూల్, డిఎంకెలదే ఈ బాధ్యత
#### కుటుంబ పార్టీలతో మహిళలకు న్యాయం జరగదు

అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగేలా సవరణ బిల్లు తెచ్చాం

రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ దుష్ప్రచారం

ఈ పాపం ఆ పార్టీలను వదిలి పెట్టదు...మహిళా శక్తి చూస్తూ ఊరుకోదు

జాతిని ఉద్దేశించిన చేసిన ప్రసంగంలో మోడీ ఘాటు విమర్శలు

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** భారత నారీశక్తి ఎదగకుండా కాంగ్రెస్ తదితర విపక్షాలు అడ్డుకున్నాయని ప్రధాని మోదీ ఆక్షేపించారు. భారత మహిళల కలలను ధ్వంసం



మిగతా 2లో

చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ప్రయత్నం మరోసారి భంగపాటుకు గురైంది. దశాబ్దాలుగా ఈ విషయంలో ప్రభుత్వాలు విఫలమవుతున్న పరంపర కొనసాగింది. మహిళా రిజర్వేషన్లలో ఓబీసీలకూ రిజర్వేషన్ ఉండాలన్న అంశంతో గతంలో ఈ బిల్లు ఆమోదానికి నోచుకోకపోగా.. డీలిమిటేషన్ కు ముడిపెట్టడం ఈసారి ప్రతిబంధకంగా మారింది. దీంతో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేకపోవడమే ఈ వైఫల్యాలకు కారణమన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## మహిళా బిల్లు..
# మళ్లీ చెల్లు



#### వనితల రిజర్వేషన్లకు మరోసారి భంగపాటు

- దశాబ్దాలుగా సఫలం కాని ప్రయత్నాలు
- ఓబీసీ రిజర్వేషన్లు చేర్చనందున గతంలో
- పునర్విభజన అంశం చేర్చడంతో ఇప్పుడు విఫలం
- వర్షాకాల సమావేశాల్లో మళ్లీ సభలోకి బిల్లు?

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో :**

మహిళా రిజర్వేషన్ బిల్లు ఎప్పటిలాగే పార్లమెంటులో వీగిపోయింది. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ కల్పించే విషయంలో రాజకీయ పార్టీలన్నీ ఏకీభవిస్తున్నట్లు ప్రకటనలు చేస్తున్నా.. బిల్లు సభలోకి వచ్చే సరికి రాజకీయ కారణాలతో విభేదిస్తున్నాయి. దీంతో ఏళ్లు గడుస్తున్నా, మహిళా రిజర్వేషన్ చట్టం సాకారం కావడం లేదు. నిజానికి మహిళా రిజర్వేషన్ అంశాన్ని మన రాజ్యాంగం రూపొందించిన సమయంలోనే ఆలోచన చేశారు. కానీ ఆచరణ సాధ్యపడలేదు. అలా మొదట్లోనే బ్రేక్ పడిన మహిళా రిజర్వేషన్ అంశం 78 ఏళ్లు కావస్తున్నా ఆచరణలోకి రావడం లేదు. రాజ్యాంగ రచన సమయంలోనే చట్టాన్ని ఆమోదించలేకపోయిన తర్వాత 1996లో దేవెగౌడ ప్రధానిగా ఉండగా మళ్లీ తెరపైకి తెచ్చారు. కానీ, అప్పట్లో 13 పార్టీలతో కూడిన యునైటెడ్ ఫ్రంట్ సంకీర్ణ ప్రభుత్వంలో పలు పార్టీల నేతలు సుముఖంగా లేకపోవడంతో సభలో గందరగోళం నెలకొని బిల్లు ఆమోదం పొందలేకపోయింది.

- మిగతా 2వ పేజీలో



## దత్తపుత్రుడి బండారం బయట పడింది

బిజెపితో అనుబంధం బట్టబయయలు

జగన్ తీరుపై మండిపడ్డ వైఎస్ షర్మిల

2లో



## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

దేశాన్ని విభజించే కుట్రలను ఆపారు

వారందరికీ ఎన్నో కృతజ్ఞతలు

ఎక్స్ వేదికగా స్టాలిన్ వెల్లడి

### మహిళా రిజర్వేషన్‌లో
# చిత్తశుద్ధి లేదు
#### బిల్లు ముసుగులో డీలిమిటేషన్ చట్టం
#### దక్షిణాదిని దెబ్బతీసే కుట్రను అడ్డుకున్నాం

- చిత్తశద్ధి ఉంటే కేవలం మహిళా బిల్లు తేవాలి
- అందుకు ఇండి కూటమి బేషరతుగా మద్దతు ఇస్తుంది
- బిజెపితో జతకట్టిన పార్టీలకు ఎదురుదెబ్బలు తప్పవు
- తెలుగు దేశం పార్టీకి కూడా ఆ ప్రమాదం ఉంది
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చారని కేంద్ర ప్రభుత్వంపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శలు గుప్పించారు. మహిళా బిల్లు వీగిపోవడంతో ప్రతిపక్షాలపై అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ చాలా చేసిందని పేర్కొన్నారు. మహిళా బిల్లు వీగిపోవడం.. భాజపా విధానాల ఓటమిగా భావించాలి.

మిగతా 3లో

### తెలంగాణ ఆత్మగౌరవం
## దెబ్బతీసిన తేజస్వీసూర్య

- పెదవి విప్పని తెలంగాణ బిజెపి, కాంగ్రెస్ ఎంపిలు
- ఈ వ్యవహారాన్ని ఇంతటితో వదిలే ప్రసక్తి లేదు
- రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అన్న హరీష్ రావు
- రాజకీయ పునరేకీకరణ ప్రారంభమయ్యిందన్న కెటిఆర్



2లో

## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

నటుడి వ్యాఖ్యలపై తీవ్ర దుమారం

మండిపడ్డ జనసేన నేత నాగబాబు

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు నిర్వహించే అదృష్టం

పుష్కరాలకు ముందే పోలవరం పూర్తి చేస్తాం

రాజధాని అమరావతి రైతుల త్యాగం మరువలేనిది

రాష్ట్రంలో గొడ్డలి పార్టీ అభివృద్ధిని అడ్డుకుంటోంది

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు

3లో



**నిడదవోలు, (క్రైమ్ మిర్రర్):** గోదావరి పుష్కరాలను వచయ్చే యేడు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి




## ఫుట్‌పాత్ అక్రమణల కూల్చివేత



**గండిపేట(క్రైం మిర్రర్):** ఫుట్‌పాత్ అక్రమణలను ఎప్పటికప్పుడు గుర్తిస్తు కూల్చివేస్తున్నామని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్‌లు వెల్లడించారు. శనివారం అత్తాపూర్ నుంచి శివరాంపల్లి వరకు అక్రమంగా నిర్మించిన ఫుట్‌పాత్ అక్రమణలపై జీహెచ్‌ఎంసీ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికి వ్యాపారుల నుంచి స్పందన రాకపోవడంతో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ పోలీసుల బందోబస్తు మధ్య కూల్చివేతలు నిర్వహధించారు. ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల ప్రజలకు, ముఖ్యంగా పాదాచారుకలు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు కూడా పెరుగుతున్నాయని పేర్కొన్నారు. ఇకపై ఎవరైనా మున్సిపల్ నిబంధనలను ఉల్లంఘించి తిరిగి ఫుట్‌పాత్‌లపై ఆక్రమణలు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నిర్మాణాలను కూడా కూల్చివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్రమంత్రి అల్పాహార విందు

### హాజరైన సిఎం రేవంత్ సహా పలువురు నేతలు

న్యూఢిల్లీ,ఏప్రిల్18 : తెలుగు రాష్ట్రాల నేతలకు ఆంధ్ర నుంచి కేంద్రమంత్రిగా ఉన్న భూపతిరాజు శ్రీనివాస వర్మ ఆతిథ్యం ఇచ్చారు. శనివారం ఉదయం తెలుగు రాష్ట్రాల నేతలకు కేంద్ర మంత్రి అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ అల్పాహార విందులో ఎటువంటి రాజకీయ కోణం లేదని స్పష్టం చేశారు. డిసెంబర్ 9 నాటికి హైదరాబాద్ క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉండాలని ఈవీ బస్సులు ఇవ్వాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారని తెలిపారు. ఎలక్ట్రిక్ బస్సుల కేటాయింపులు చేశామని.. త్వరలో అందజేస్తామని చెప్పారు. మహిళా రిజర్వేషన్ 2029 నుంచి అమలు చేసేందుకు ఒక ప్రయత్నం చేశామని.. కానీ విపక్షాలు వ్యతిరేకించాయన్నారు. 2029 నుంచే మహిళా రిజర్వేషన్ అమలు కావాలని ఆశిద్దామని కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ వెల్లడించారు. అల్పాహార విందుకు కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, కుమారస్వామి, పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ హాజరయ్యారు. ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్, ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు కూడా ఈ విందులో పాల్గొన్నారు.

## పూజ చేస్తుండగా విషాదం

### చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మీ మృతి

హైదరాబాద్:హైదరాబాద్ బేగంపేటలో విషాదం చోటుచేసుకుంది. తెల్లవారుజామున పూజ చేస్తూ దీపం వెలిగిస్తుండగా చీరకు నిప్పంటుకుని రిటైర్డ్ ప్రిన్సిపల్ విజయలక్ష్మి (62) మరణించారు.వివరాల్లోకి వెళ్లే.. బేగంపేటలోని శ్యామ్‌లాల్ ప్రాంతానికి చెందిన విజయలక్ష్మి ప్రభుత్వ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రిటైర్ అయ్యారు. ప్రస్తుతం ఇంట్లో ఒంటరిగానే ఉంటుంది. రోజువారీ పూజల్లో భాగంగా తెల్లవారుజామున దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తూ చీరకు నిప్పంటుకుంది. దీంతో ఆమె భయంతో ఇంట్లో అటు ఇటు పరిగెత్తగా మంటలు మరింత వ్యాపించాయి. సోఫా, కర్టెన్లు, ఇతర ఫర్నీచర్‌కు సైతం మంటలు అంటుకోవడంతో తీవ్రంగా గాయపడింది. అలాగే ఇంట్లో పొగ నిండిపోవడంతో ఊపిరాడక కుప్పకూలింది. ఇంట్లో నుంచి పొగలు రావడం గమనించి స్థానికులు వెంటనే పోలీసులు, ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. కాగా, వారు వచ్చేప్పటికే విజయలక్ష్మి మృతిచెందినట్లు తెలిసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తు?న్నారు.

# సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల బలోపేతానికి కృషి

## లఘు ఉద్యోగ భారతి అఖిల భారత అధ్యక్షుడు మధుసూదన్ దాడు




**గండిపేట్. : ( క్రైమ్ మిర్రర్ ):** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు లఘు ఉద్యోగ భారతి అఖిల భారత అధ్యక్షుడు మధుసూదన్ దాడు తెలిపారు. రాజేంద్రనగర్ దగ్గర ఆరంఘర్‌లో ఉన్న బికనేర్‌వాలా బొటిక్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లఘు ఉద్యోగ భారతి సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. 28 రాష్ట్రాల్లో 75 వేల మందికి పైగా సభ్యులతో దేశంలోనే అతిపెద్ద సంఘంగా నిలిచిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సన్నిహితంగా పని చేస్తూ ఎంఎస్‌ఎంఈ విధానాల రూపకల్పన, అమలులో విలువైన సూచనలు అందిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వాలు కూడా మా సూచనలను కోరుకుంటున్నాయన్నారు. తెలంగాణ శాఖ దేశంలోనే అత్యంత చురుకైన శాఖలలో ఒకటిగా ఉందన్నారు.ఎంఎస్‌ఎంఈ అభివృద్ధికి విశేషంగా తోడ్పడుతోందని చెప్పారు. దేశవ్యాప్తంగా సభ్యులు పరస్పరం కలిసేలా, వ్యాపార అవకాశాలు పెంపొందించుకునేలా లఘు ఉద్యోగ భారతి ఒక బలమైన డిజిటల్ వేదికను అందిస్తుందని పేర్కొన్నారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. విద్యా సంస్థలు, ఐఐటీలు, పరిశోధన, మేనేజ్‌మెంట్ సంస్థల భాగస్వామ్యంతో సభ్యులు సామర్థ్యాన్ని పెంచుకుంటున్నారని తెలిపారు. సీఎస్ఐఆర్ తో నిర్వహించిన '100 రోజులు - 100 టెక్నాలజీలు' కార్యక్రమం ద్వారా సభ్యులు వినూత్న సాంకేతిక పరిష్కారాలతోలాభపడుతున్నారని తెలిపారు. తెలంగాణకు చెందిన ఇద్దరు సభ్యులు ఈ సాంకేతికతతో ప్రయోజనం పొందారన్నారు. అదనంగా 100కు పైగా ఐటీఐలతో భాగస్వామ్యం ద్వారా పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలనురూపుదిద్దుతున్నామన్నారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులను తయారు చేసి, ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా లఘు ఉద్యోగ భారతి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణలో 13 జిల్లాల్లో విస్తరణకు నిర్ణయం తీసుకున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ముందు ఎంఎస్‌ఎంఈల వాణిని మరింత బలంగా వినిపించడమే లక్ష్యమన్నారు. పరిశ్రమల సమస్యలకు ప్రాతినిధ్యం వహిస్తున్నామన్నారు. మా కృషితో ప్రభుత్వాల నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్నారు. విధానాలు, జీఓలకు సంబంధించిన ముఖ్య సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. నైపుణ్య లోటును అధిగమించేందుకు ఐటీఐ ప్రిన్సిపాళ్లతో చర్చలు ప్రారంభించామన్నారు. పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలో మార్పులకు చర్యలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో కుదిరిన ఎంఓయూ ద్వారా ఇప్పటికే సుమారు 200 మంది విద్యార్థులకు ఉపాధి కల్పించగలిగామన్నారు. ఇన్నోవేషన్, పరిశ్రమల మధ్య గ్యాప్‌ను తగ్గించేందుకు, ఐఐసీటీ వద్ద ఉన్న 2,600కు పైగా సిద్ధంగా ఉన్న సాంకేతిక పరిజ్ఞానాలను ఎ ం ఎ న్ ఎ ం ఈ ల క ు అ ం ద ు బా ట ు లో కి తీసుకువచ్చామన్నారు. ఈ సందర్భంగా లఘు ఉద్యోగ భారతి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే నరేంద్రనాథ్ దత్ మాట్లాడుతూ లఘు ఉద్యోగ భారతి ఎంఎస్‌ఎంఈల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణలో 600 మంది సభ్యులు ఉన్నారన్నారు. మా నినాదం 'మేడ్ ఇన్ ఇండియా - మేడ్ ఫర్ ది వరల్డ్' అన్నారు. ఈ సమావేశంలో లఘు ఉద్యోగ భారతి అఖిల భారత సంయుక్త ప్రధాన కార్యదర్శి మోహన్ సుందరం, అఖిల భారత ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు బీ అనిల్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి ఓం అనుజ్ ఖేరండేవాల్ పాల్గొన్నారు.లఘు ఉద్యోగ భారతి ఒక జాతీయ స్థాయి సంస్థ. దేశవ్యాప్తంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్‌ఎంఈ) అభివృద్ధి, బలోపేతం కోసం పని చేస్తుంది. ఆత్మనిర్భర భారత్ లక్ష్యాన్ని సాధించడం, ఉపాధి అవకాశాలు పెంచే పారిశ్రామిక వాతావరణాన్ని సృష్టించడం లక్ష్యంగా ముందుకు సాగుతుంది. భారత ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న చిన్న, సూక్ష్మ పరిశ్రమల అభివృద్ధి, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం ధ్యేయంగా ఉంది. దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. యువత, నిపుణులను ఉద్యోగార్థులుగా కాకుండా, ఉద్యోగ సృష్టికర్తలుగా మారేందుకు ప్రేరేపిస్తుంది. ఎంఎస్‌ఎంఈల సమస్యలను ప్రభుత్వానికి వినిపిస్తుంది. పరిశ్రమలకు అనుకూలమైన విధానాల రూపకల్పనకు సహకరిస్తుంది. చిన్న పరిశ్రమల్లో ఆధునికీకరణ, ఆవిష్కరణలు, కొత్తసాంకేతికతలను స్వీకరించేందుకు ప్రోత్సహిస్తుంది. ఎంఎస్‌ఎంఈల మధ్య పరస్పర అనుసంధానం, సహకారం పెంపొందించే బలమైన వేదికను సృష్టిస్తుంది. సెమినార్లు, వర్క్‌షాప్‌లు, వ్యాపార సమావేశాలు నిర్వహిస్తూ.. జ్ఞానం, వ్యాపార అవకాశాలను పంచుకుంటుంది. వ్యవసాయ పారిశ్రామిక, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు, సాంకేతిక పరిజ్ఞానం మీద శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఎంఎస్‌ఎంఈల సంక్షేమం కోసం ప్రభుత్వ విభాగాలతో చర్చలు జరుపుతుంది. సూచనలు ఇస్తుంది. ఉత్పాదకత, పోటీ సామర్థ్యాన్ని పెంచేందుకు పరిశ్రమ క్లస్టర్ల అభివృద్ధికి మద్దతు ఇస్తుంది. ఎగ్జిబిషన్లు, కొనుగోలుదారులు - అమ్మకందారుల సమావేశాల ద్వారా దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లను అన్వేషించేందుకు ఎంఎస్‌ఎంఈలకు సహాయం చేస్తుంది. ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, నిధుల అవకాశాలపై సభ్యులకు అవగాహన కల్పిస్తుంది. గ్రామీణ స్థాయిలో వ్యాపారాన్ని ప్రోత్సహిస్తూ, గ్రామ ఆధారిత పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం అందిస్తుంది.

మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి

# పరిష్కారమా... ప్రాణాలు పోవడమా...?

### ఫ్యాబ్ సిటీ రైతుల సమస్యను వెంటనే పరిష్కరించాలి --- సిపిఎం డిమాండ్

### 22 సంవత్సరాలు గడుస్తున్న పరిష్కారం కాని భూ నిర్వాసితుల కళ

### నిలిపివేసిన ప్లాట్ల రిజిస్ట్రేషన్లు వెంటనే ప్రారంభించాలి --- రైతుల డిమాండ్






**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** గత 22 సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్న ఫలించని రావిర్యాల, జన్నైగూడ భూ నిర్వాసితుల కళ,అని సిపిఐ, ఎం పార్టీ జిల్లకార్యదర్శి పగడాల యాదయ్య అన్నారు. ప్రభుత్వాలు మారినా పార్టీలు మారిన ఫ్యాబ్ సిటీ రైతుల కళ నెరవేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శుక్రవారం ఫ్యాబ్ సిటీలో టి జి ఐ ఐ సి ఓ ప్రైవేట్ కంపెనీకి స్థలాన్ని కేటాయించడంతో అక్కడ పనులు ప్రారంభించడానికి రావడంతో రైతులు అడ్డుకుని వారిని వెనక్కి పంపించేశారు. రైతులకు మద్దతుగా సీపీఐ ఏం పార్టీ నాయకులు అక్కడికి చేరుకొని ధర్నేపట్టారు ఈ సందర్భంగా పగడాల యాదయ్య మాట్లాడుతూ..ఎలాంటి కేసులు లేని భూములను పరిశ్రమలకు ఇచ్చి, కోర్టులో కేసులు ఉన్నా భూములను రైతులకు ప్లాట్ల రూపంలో ఇవ్వడం చాలా బాధాకరంగా ఉందన్నారు. అమాయకమైన రైతులను ఇబ్బంది పెట్టడం పై ప్రభుత్వానికి సరికాదన్నారు గత 22 సంవత్సరాలుగా ఫ్యాబ్ సిటీలో భూములు కోల్పోయిన రైతులు న్యాయం కావాలని రైతులకు తగిన నష్ట పర్యాయం ఇవ్వాలని భూ పోరాటం చేస్తున్న స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు రైతులపై కపట ప్రేమను చూపుతున్న మంత్రులు ఎమ్మెల్యేలు ఫ్యాప్సిటీ రైతులకు ఎందుకు న్యాయం చేయలేకపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు ఇకనైనా రైతుల ఆవేదనను అర్థం చేసుకొని స్థానికంగా ఉండే ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గాని, రాష్ట్ర ప్రభుత్వం గానీ త్వరగా భూ సమస్యను పరిష్కరించి రైతులకు కేటాయించిన ప్లాట్లను వెంటనే రిజిస్ట్రేషన్ చేయించాలని సిపిఐ ఎం పార్టీ తరపున డిమాండ్ చేశారు లేని పక్షంలో ఇక్కడి నుండి రైతుల భూ సమస్యను తీరేవరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి చివరికి ప్రాణాలైనా అర్పించి 22 సంవత్సరాలుగా రైతుల భూ పరిష్కారాన్ని నెరవేర్చే వరకు పోరాట ఉద్యమం ఆగదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాడిగల్ల భాస్కర్, సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల జంగయ్య, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముసలయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, సిపిఐ ఎం మహేశ్వరం మండల కార్యదర్శి శేఖర్, సిపిఐ ఎం మహేశ్వర్ మండల కమిటీ సభ్యులు పి జగన్ మరియు రావిర్యాల, జన్నైగూడ, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

# ఆవుపై దాడి చేసి చంపిన పెద్దపులి

### పోలవరం ప్రాంతంలో తొలగని భయాందోళన

ఏలూరు,ఏప్రిల్18(ఆర్‌ఎన్‌ఎ): పోలవరం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం రేపుతోంది. ప్రాజెక్ట్ సమీపంలోని పాత చేగొండపల్లి గ్రామం వద్ద ఒక ఆవుపై పులి దాడి చేసి చంపిన ఘటన స్థానికంగా భయాందోళనకు దారితీసింది. ఆవు మృతదేహాన్ని గమనించిన గ్రామస్తులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులు పరిశీలించగా, అక్కడ పులి పాదముద్రలను గుర్తించారు. ఈ నేపథ్యంలో పులి కదలికలను పర్యవేక్షించేందుకు అటవీశాఖ సిబ్బంది ఘటన చోటుచేసుకున్న ప్రాంతంలో ట్రాప్ కెమెరాలను ఏర్పాటు చేశారు. పులి ఏ దిశగా సంచరిస్తోందో తెలుసుకునేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.


Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.

# మహిళా బిల్లు.. మళ్లీ చెల్లు



(మొదటి పేజీ తరువాయి)

ఓబీసీ ప్రాతినిధ్యం లేకపోవడంతో.. ఆ సమయంలో మహిళా బిల్లును సమీక్షించడానికి సీపీఐ నాయకురాలు గీతా ముఖర్జీ నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఈ కమిటీ బిల్లును అధ్యయనం చేసి 'చట్టసభల్లో మహిళలకు దాదాపు మూడో వంతు రిజర్వేషన్' అనే పదం బదులుగా మూడో వంతుకు తగ్గకుండా రిజర్వేషన్ అనే పదం చేర్చాలని ఆ కమిటీ సూచించింది. అదేవిధంగా రాజ్యసభలో కూడా ఇవ్వాలని, ఓబీసీలకూ ప్రాతినిధ్యం ఇవ్వాలని పేర్కొంది. వీటిని చేర్చి కొత్త బిల్లు తీసుకువచ్చినా 1996లో ఏకాభిప్రాయం సాధించలేకపోయారు. బిల్లులో ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఉన్నట్లే ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని సూచనలతో పరిస్థితి మళ్లీ మొదటికి వచ్చింది. అనంతరం 1998 నుంచి 2004 వరకూ కొనసాగిన వాజపేయి సారథ్యంలోని ఎన్డీఏ సర్కారు హయాంలో మహిళా బిల్లు ఆమోదం కోసం పలు ప్రయత్నాలు జరిగాయి. 1998 జులై 13న లోక్ సభలో న్యాయశాఖ మంత్రి తంబిదురై మహిళా బిల్లును ప్రవేశపెట్టినప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ సారథ్యంలోని ఆర్జేడీ, ములాయంసింగ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్ వాదీ పార్టీ సభ్యులు వ్యతిరేకించారు. ఓబీసీ కోటా లేకుండా మహిళా బిల్లును ఆమోదించే ప్రశ్నేలేదని తేల్చిచెప్పారు. అదే ఏడాది డిసెంబరులో బిల్లు తెచ్చే ప్రయత్నాలను లోక్ సభలో మమతా బెనర్జీ గట్టిగా అడ్డుకున్నారు. బీఎస్పీ, ముస్లింలీగ్ తదితర పార్టీలు కూడా బిల్లును సమర్థించలేదు. పాలకపక్షంలోని ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు కూడా విభేదించినట్లు గుర్తు చేస్తున్నారు. ఇక వాజ్ పేయి రెండోసారి ప్రధాని అయ్యాక 1999లో మరోసారి బిల్లును తీసుకురాగా, ఎస్పీ, బీఎస్పీ, ఆర్జేడీ సభ్యులు గట్టిగా వ్యతిరేకించారు. ఆ తర్వాత 2004లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన మన్మోహన్ సింగ్ ఈ ప్రయత్నాలు చేసినా.. ఆర్జేడి తదితర భాగస్వామ్య పక్షాల అభ్యంతరాలతో అమలు సాధ్యం కాలేదు. 2010లో రాజ్యసభలో ఆమోదం పొందినా లోక్ సభ ఆమోద ముద్ర పడలేదు.

**చట్టమైనా అమలు అసాధ్యమా?**

ఇక ప్రధాని మోదీ సారథ్యంలో 2023లో మహిళా బిల్లును ప్రవేశపెట్టారు. నారీ శక్తి వందన్ అభియాన్ పేరిట పలు సవరణలతో తీసుకువచ్చిన ఈ బిల్లుకు లోక్ సభ, రాజ్యసభ ఆమోద ముద్ర వేశాయి. రాష్ట్రపతి ఆమోదంతో మహిళా బిల్లు తొలిసారిగా చట్టరూపం దాల్చింది. అయితే దీంట్లో ఉన్న సవరణల ప్రకారం 2026లో నిర్వహించే జనగణన అనంతరం నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే ఈ చట్టం అమలు అవుతుందని నిబంధన చేర్చారు. అయితే దీనికి సవరణలు చేసి తాజాగా పార్లమెంటులో ప్రవేశపెట్టారు. 2026 జనాభా లెక్కలకు బదులుగా 2011 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు నియోజకవర్గాల పునర్విభజన చేయాలని నిర్ణయించారు. ఈ రెండు అంశాలకు లింకు పెట్టడంతోనే విపక్షాలు వ్యతిరేకించాయి. అయితే మహిళా రిజర్వేషన్ చట్టం చేస్తున్నట్లు ఈ నెల 16నే కేంద్రం ప్రకటించింది. గెజిట్ కూడా విడుదల చేసింది. అయితే సభలో రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడంతో రిజర్వేషన్ల అమలు ప్రక్రియ నిలిచిపోయినట్లే అంటున్నారు. కానీ, కేంద్రం విడుదల చేసిన గెజిట్ ను అమలు చేయాలంటే ఆరు నెలల సమయంలో ఎప్పుడైనా చట్టం చేయొచ్చునని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. దీంతో వచ్చే పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లో బిల్లును మళ్లీ ప్రవేశపెట్టాలని కేంద్రం భావిస్తోందని అంటున్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతీసిన తేజస్వీసూర్య



**జగిత్యాల,(క్రైమ్ మిర్రర్):** బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య లోక్‌సభలో చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉన్నాయని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న కేసీఆర్' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్‌రావు మాట్లాడారు. బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలకు తెలంగాణ ఎంపీ , కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సపోర్టుగా నిలిచారని ఆరోపించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని కించపరిచేలా మాట్లాడితే తెలంగాణలో 8 మంది బీజేపీ, 8 మంది కాంగ్రెస్ ఎంపీలు ఉన్నా ఏం లాభమని అన్నారు. బీజేపీ ఎంపీ బేషరతుగా తెలంగాణ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఆత్మగౌరాన్ని దెబ్బ తీసిన ఎంపీ విషయంలో బీఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని వెల్లడించారు. బడేబాయి, చోటే బాయి బంధం మరో సారి బయటపడిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ఎంపీ లు పార్లమెంట్లో లేని లోటు నిన్న స్పష్టంగా కన్పించిందని హరీష్‌రావు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమం, ప్రజల మీద విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. భారత్ – పాక్ విభజనతో తెలంగాణ ఏర్పాను పోల్చుతారా అంటూ మాజీ మంత్రి మండిపడ్డారు. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిందన్నారు. పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయి.. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని హరీశ్ రావు తెలిపారు. ఎంపీ తప్పు మాట్లాడితే.. క్షమాపణ చెప్పాల్సింది పోయి వెనుకేసుకుని వస్తున్నారని మండిపడ్డారు. లోక్ సభలో బీఆర్ఎస్ ఎంపీలు లేని లోటు తెలుస్తోందన్నారు. బీజేపీ ఎంపీ వ్యాఖ్యలపై కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు పెదవులు మూసుకుని కూర్చున్నారని మండిపడ్డారు. తేజస్వి సూర్య మూతి పగిలే సమాధానం చెప్పలేకపోయారని అన్నారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గాయపరిచారన్నారు. మహిళా బిల్లు విషయంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలు నాటకామాడుతున్నాయని విమర్శించారు. ఎంపీ తేజస్వి యాదవ్ వ్యాఖ్యలను సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఖండించలేదని,రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం రాబోతుందని, దానికి నిదర్శనం బీఆర్ఎస్‌లో జీవన్ రెడ్డి చేరిక అని స్పష్టం చేశారు. రాజకీయల్లో విలువలతో కూడిన రాజకీయం చేసిన వ్యక్తి జీవన్ రెడ్డి అని కొనియాడారు.మహిళా బిల్లును డీలిమిటేషన్‌తో ఎందుకు ముడి పెట్టారని ప్రశ్నించారు. మెజారిటీ లేకున్నా బిల్లు పెడతారా అని నిలదీస్తూ.. రాజకీయం కోసమే బిల్లు ప్రవేశపెట్టారని మాజీ మంత్రి హరీశ్ రావు వ్యాఖ్యలు చేశారు. మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు టి.జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరబోతున్న సందర్భంగా జిల్లాలో పండుగ వాతావరణం కనిపిస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ నెల 20న జగిత్యాలలో జరగనున్న కేసీఆర్ ' ప్రజా ఆశీర్వాద సభ' ఏర్పాట్లను మాజీ మంత్రి హరీష్‌రావు, కొప్పుల ఈశ్వర్ , ఎమ్మెల్సీ రమణ, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో రాజకీయ పునారేకీకరణ జరుగుతుందని వెల్లడించారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభం అవుతుందని, జగిత్యాల నుంచి బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని దీమాను వ్యక్తం చేశారు.కేసీఆర్ బయటకు వస్తే గుంట నక్కలు బయపడుతున్నాయని పేర్కొన్నారు.కేసీఆర్ జగిత్యాలలో సభ ఉంటే మేడి గడ్డలో రేవంత్ సభ ఏర్పాటు చేసుకున్నాడని విమర్శించారు. రేవంత్ హైట్‌లో చిన్న అనుకున్న. కానీ రేవంత్‌ది చిన్న మెదడని, ఇక్కడ ఉన్న ఎమ్మెల్యే హై బ్రిడ్, క్రాస్ బ్రిడ్ ఎమ్మెల్యేనా అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసిన కేసీఆర్ సభ విజయవంతమవుతుందని, కేసీఆర్ సీఎం కావడం ఖాయమని అన్నారు. ఈనెల 20న కేసీఆర్ సాయంత్రం 5,30 నిముషాలకు చేరుకుంటారని వివరించారు. సుమరు గంట సేపు కేసీఆర్ సభ ఉంటుందని కేటీఆర్ వెల్లడించారు.

## రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ఆనందం

చెన్నై,ఏప్రిల్18(ఆర్ఎన్ఎ): లోక్‌సభలో శుక్రవారం రాజ్యాంగ 131 సవరణ బిల్లు 2026 వీగిపోయింది. దీంతో నల్లచట్టమైన డీలిమిటేషన్‌ని కేంద్రం ఉపసంహరించుకుంది. డీలిమిటషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు చేసిన పోరాటం పార్లమెంటులో విజయం సాధించిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అన్నారు. దానిని ఓడించినందుకు ఇండియా బ్లాక్ ఎంపీలకు, మహిళలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వీడియో పోస్టు చేశారు. నేను ఆనందంతో, నూతన శక్తితో మీ ముందు నిలబడ్డాను. డీలిమిటేషన్ అనే నల్లచట్టానికి వ్యతిరేకంగా మన పోరాటం విజయవంతమైంది. ఈ ప్రమాదాన్ని ఏడాది క్రితమే ఊహించి, ఈ విజయాన్ని సాధించడానికి అవసరమైన పనులన్నీ అప్పుడే మొదలుపెట్టాము. మొదట ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నాయకుల సమన్వయ సమావేశంతో మొదలుపెట్టి, మొన్న మేము నల్లజెండా ఎగురవేసి నల్లచట్టం ప్రతిని దహనం చేశాము. అప్పుడు నేను దహనం చేసిన ప్రతిల మంటను వ్యాపించనివ్వండి అని నేను అన్నాను. అదే నిన్న పార్లమెంటులో కూడా మంటలు చెలరేగాయి' అని స్టాలిన్ వీడియోలో అన్నారు. హిళా రిజర్వేషన్ల నెపంతో మోసపూరిత ప్రయతాన్ని ప్రతిఘటించిన తమిళనాడు ప్రజలకు, ముఖ్యంగా మహిళలను ఆయన ప్రశంసించారు. అలాగే శుక్రవారం పార్లమెంటులో 50,60 వ దశకాల నాటి పాత డిఎంకెని చూడడం అంటే ఏమిటని అడుగున్న కొంతమంది అపరిపక్వ వ్యక్తులతో 'ఇదే డిఎంకె' చూడండి' అని నేను చెప్పాను. నిన్న మేమ దాన్ని బలంగా చూపించాం అని స్టాలిన్ వీడియో సందేశంలో అన్నారు. పార్లమెంటులో దీనిని ఓడించిన ప్రతి ఒక్కరికీ తాను కతృతజ్ఞతలు తెలిపారు. ఇండియా బ్లాక్ పార్టీలతో సహా అన్ని ప్రతిపక్ష పార్టీల ఎంపీలు ఏకతాటిపై నిలబడటం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. దేశాన్ని విభజించే ప్రయత్నాల కు ఇది భారీ దెబ్బ అని ఆయన పేర్కొన్నారు.

## రాముడిపై నోరు పారేసుకున్న ప్రకాశ్ రాజ్

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఇటీవల కేరళ సాహిత్యోత్సవంలో ప్రకాశ్ రాజ్ రామాయణం గురించి చేసిన వ్యాఖ్యలు చినికి చినికి గాలివానగా మారుతున్నాయి. రాముడు ఉత్తరాది కూలీ అని, దక్షిణాదికి వలస వచ్చాడని దుర్మార్గపు వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో పలు ప్రాంతాలలో ఆయనపై రామభక్తులు కేసులు వేస్తున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డ్ సభ్యులు భానుప్రకాశ్ రెడ్డి సైతం ప్రకాశ్ రాజ్‌పై పరువునష్టం దావా వేసి, లీగల్ నోటీసులు పంపారు. ఆయన సహ నటీనటులు ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలను ఖండిస్తున్నారు. మరికొందరైతే ప్రకాశ్‌రాజ్ నటిస్తున్న సినిమాలను బాయ్‌కాట్ చేయాలని పిలుపు నిస్తున్నారు. ప్రకాశ్ రాజ్‌ను సినిమాల నుండి తొలగించాలని సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రముఖ నటుడు, నిర్మాత, జనసేన శాసనమండలి సభ్యులు నాగబాబు సైతం ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యలపై పరోక్షంగా స్పందించారు. ట్విట్టర్ వేదికగా ఆయన తన మనసులోని భావాలను వ్యక్తం చేశారు. 'శ్రీరాముడు కేవలం హిందువుల దేవుడు మాత్రమే కాదు. ఆయన ధర్మానికి ప్రతీక. ఆయనను అవమానించడం లేదా తగ్గించాలని చూడటం ధైర్యం కాదు... అహంకారం! మానసిక అంధత్వం వల్ల జరిగే పొరపాటు అది' అని అన్నారు.రాముడిని ఎగతాళి చేసేవారు తమని తాము నష్టపర్చుకుంటున్నారని, అజేయమైన ధర్మాన్ని కాపాడే శక్తులు నిరంతరం పని చేస్తుంటాయని నాగబాబు అభిప్రాయ పడ్డారు. చరిత్రలో న్యాయానికి వ్యతిరేకంగా నిలిచినవారు పతనమయ్యారని, అదే విధంగా రాముడిపై విషం చిమ్మే వారి భవిషత్తు కూడా అదే అవుతుందని నాగబాబు అన్నారు. 'రాముడి పేరే ఓ కవచమని, ఆయన కథ ఖడ్గమని, ఆయన ఉనికి నాగరికతకు అచంచలమైన కోట' అని నాగబాబు ఆ పోస్ట్‌లో పేర్కొంటూ, ఇన్ డైరెక్ట్‌గా ప్రకాశ్ రాజుకు స్ట్రాం÷-రగ్ కౌంటర్ ఇచ్చారు. తాజాగా ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశించి నాగబాబు మరో ట్వీట్‌ను పోస్ట్ చేశారు. 'ప్రకాశ్ రాజ్‌గారూ మీరు... నాస్తికుడినని చెప్పారు.

## దత్తపుత్రుడి బండారం బయట పడింది

(మొదటి పేజీ తరువాయి)

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జగన్ చేసిన నీచపు పనికి వైఎస్సార్ ఆత్మ నిజంగా ఘోషిస్తోందని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. మహిళా బిల్లును, డీ లిమిటేషన్‌కి లింక్ పెట్టడం జగన్ అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై షర్మిల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దత్తపుత్రుడు జగన్ తెర తొలగిందని విమర్శించారు. బీజేపీతో ఆయన పెట్టుకున్న అక్రమపొత్తు తేటతెల్లమైందని ఎద్దేవా చేశారు. ఈ మేరకు షర్మిల ఓ ప్రకటన విడుదల చేశారు. విపక్షం ముసుగులో ఉన్నది సైతం బిజెపి పక్షమేనని నిజ నిర్ధారణ జరిగిందని తెలిపారు. వైసీపీ హయాంలో చేసిన అవినీతి కోసం ఇంతలా బీజేపీతో అంటకాగాలా..? అని ప్రశ్నించారు. కేసుల నుంచి రక్షణ కోసం బానిసగా బతకాలా..? అని ఎద్దేవా చేశారు. ఇదేనా జగన్ చెప్పే వైఎస్సార్ ఆశయాలు, వారసత్వం..? అని నిలదీశారు. మహానేత వైఎస్సార్ సిద్ధాంతాలను మంట గలిపినందుకు, విలువలకు తూట్లు పొడిచినందుకు జగన్ ఆత్మవిమర్శ చేసుకోవాలని హితవు పలికారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లకు ఎవరు వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. మహిళలకు అగ్రతాంబూలం అందిస్తుంటే అభ్యంతరం ఎవరికీ లేదని అన్నారు. కాంగ్రెస్‌తో సహా దేశవ్యాప్తంగా విపక్షాల ఐక్యత ఒకటేనని చెప్పుకొచ్చారు. మహిళా బిల్లు పాస్ అయ్యింది 2023లోనేనని ప్రస్తావించారు. నియోజకవర్గాల పునర్విభజనపై, మహిళా రిజర్వేషన్లపై కాంగ్రెస్ స్టాండ్ క్లియర్‌గా ఉందని వ్యాఖ్యానించారు. 2026 జనాభా లెక్కలు అందుబాటులోకి రావాలని షర్మిల సూచించారు. కులగణన ద్వారా ఞూఅ, ఞ, క్షఃఅల సంఖ్య తేలాలని అన్నారు. కులాల ఆధారంగా డీ లిమిటేషన్‌లో రిజర్వేషన్లు పాటించాలని డిమాండ్ చేశారు. వెనుకబడిన కులాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుత 543 స్థానాలకు తక్షణం మహిళా రిజర్వేషన్లను పాటించాలని సూచించారు. చిన్న రాష్ట్రాల వాదనలను పరిగణనలోకి తీసుకొని సమ్మతమైన పరిష్కారం చూపాలని అన్నారు.

## మహిళా బిల్లు అడ్డుకోవడం ముమ్మాటికి భ్రూణహత్యే

(మొదటి పేజీ తరువాయి)

చేశారని విమర్శించారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లు లోక్‌సభలో వీగిపోయిన నేపథ్యంలో.. దేశ ప్రజలను ఉద్దేశించి శనివారం మోదీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పారు. ఈ బిల్లును ఆమోదింపచేయకపోవడం తనకు బాధ కలిగించిందన్నారు. ఇది ముమ్మాటికీ భ్రూణ హత్యేనని అన్నారు. దేశ హితమే తమకు అత్యంత ముఖ్యమని, కొందరికి మాత్రం దేశం కంటే రాజకీయాలే ముఖ్యమని విమర్శించారు. దేశ హితం కోసం, నారీ శక్తి హితం కోసం బిల్లు తెచ్చామన్న ఆయన.. మహిళా శక్తిని ఈ దేశం ఇంకా చూడాల్సి ఉందన్నారు. స్వార్థ రాజకీయాల కోసం నారీ శక్తిని అడ్డుకున్నారని అన్నారు. మహిళా బిల్లును కాంగ్రెస్, డీఎంకే, టీఎంసీ అడ్డుకున్నాయని, అలాంటి కుటుంబ పార్టీలు మహిళలను ఎదగనీయవన్నారు. ఆ పార్టీలు ఓడించింది బిల్లును కాదు.. మహిళా శక్తిని. తమకు జరిగిన అన్యాయాన్ని మహిళలు ఎప్పటికీ మర్చిపోరు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు కలిసి మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాయని అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు తప్పకుండా శిక్ష పడుతుంది. మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకున్న పాపం వారిని వదిలిపెట్టదన్నారు. అన్ని విషయాలను మహిళలు గమనిస్తూనే ఉన్నారు. మహిళలు తమ హక్కు కోసం 40 ఏళ్లుగా పోరాడుతున్నారు. రిజర్వేషన్ల కోసం ఎందరో మహిళలు పోరాటం చేశారు. ఎంతో నిజాయతీతో తెచ్చిన బిల్లును ప్రతిపక్ష నేతలు అడ్డుకున్నారు. మహిళా బిల్లు క్రెడిట్ తీసుకోవాలని విపక్ష నేతలకు విజ్ఞప్తి చేశాం. అన్ని రాష్ట్రాలకు సమాన బలం దక్కేలా బిల్లు తీసుకొచ్చాం. మహిళా బిల్లును అడ్డుకొని విపక్షాలు భ్రూణహత్యకు పాల్పడ్డాయి. ఈ భ్రూణహత్యలో ప్రధాన పాపం కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఎస్పీ పార్టీలదే. మహిళలకు రిజర్వేషన్ ఇవ్వడం విపక్షాలకు ఇష్టం లేదు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు ప్రాయశ్చిత్తం చేసుకోవాలి. కాంగ్రెస్ పార్టీ.. మహిళా రిజర్వేషన్ బిల్లును గతంలో చాలాసార్లు అడ్డుకుంది. మహిళా బిల్లును అడ్డుకొని విపక్ష పార్టీలు నిజస్వరూపం చూపించాయి. కాంగ్రెస్ పార్టీ పరాన్న జీవిలా బతికేస్తోంది. స్థానిక పార్టీలపై ఆధారపడి ఆ పార్టీ జీవిస్తోంది. మహిళా బిల్లుపై అవే కుట్రలు, కుతంత్రాలు చేశారు. కాంగ్రెస్, తృణమూల్, సమాజ్‌వాదీ, డీఎంకేకు ప్రజలు బుద్ధి చెబుతారు. నారీశక్తి వందన్ అధినియం బిల్లు వ్యతిరేకులు తగిన మూల్యం చెల్లించుకుంటారు.డీలిమిటేషన్‌పై కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు అసత్యాలు ప్రచారం చేశాయి. స్వార్థ రాజకీయాలతో ఆయా రాష్ట్రాల ప్రజలనూ మోసం చేస్తున్నాయి. డీలిమిటేషన్ వల్ల ఏ రాష్ట్రానికీ నష్టం జరగదని స్పష్టంగా చెప్పాను. అన్ని రాష్ట్రాలకు లోక్‌సభలో ప్రాతినిధ్యం పెరుగుతుందని హామీ ఇచ్చాను. బిల్లు ఆమోదం పొందితే అన్ని రాష్ట్రాల్లో సీట్లు పెరిగేవి. సీట్లు పెరిగితే కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి అన్ని పార్టీలకు ప్రయోజనమే.

## హర్మ్యూజ్‌పై మళ్లీ పీటముడి

**టెహ్రాన్,(క్రైమ్ మిర్రర్):** పశ్చిమాసియాలో పరిస్థితులు మళ్లీ ఉద్రిక్తంగా మారుతున్నాయి. హోర్ముజ్ జలసంధి తెరుచుకుందనే ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. మళ్లీ హోర్ముజ్ జలసంధిని మూసేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. అమెరికా తమ నౌకలపై విధించిన సముద్ర నిర్బంధం కొనసాగు తుండడమే ఇందుకు కారణమని టెహ్రాన్ పేర్కొంది. హోర్ముజ్‌పై కట్టుదిట్టమైన నియంత్రణ విధించినట్లు ప్రకటించింది. అమెరికా తన నిర్బంధాన్ని ఎత్తివేయకపోతే జలసంధి పూర్తిగా తెరవబోమని ఇరాన్ తేల్చి చెప్పింది. హోర్ముజ్‌ను తెరిచినప్పటికీ ఇరాన్ నౌకలపై తమ దిగ్బంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలను పెంచింది. హోర్ముజ్ జలసంధి గురించి, శాంతి ఒప్పందం గురించి ట్రంప్ సోషల్ మీడియాలో చేస్తున్న పోస్ట్‌లన్నీ అబద్ధాలేనని, దౌత్య చర్చలపై ముందుకు సాగుతుండగా ఇలాంటి తప్పుడు సమచారాన్ని ఇరాన్ అంగీకరించదని ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ ఘాలిబఫ్ పేర్కొన్నారు. కాగా, అమెరికా–ఇరాన్ మధ్య ఏప్రిల్ 20న రెండో దఫా శాంతి చర్చలు జరగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. పాకిస్థాన్‌లోని ఇస్లామాబాద్ వేదికగానే ఇవి జరగబోతున్నట్టు ఇరాన్ మీడియా పేర్కొంటోంది. అయితే ఈ శాంతి చర్చలు వేదిక, తేదీ గురించి అమెరికా ఇప్పటివరకు అధికారికంగా స్పందించలేదు. ఈ క్రమంలో హర్మ్యాజ్ జలసంధిని తెరుస్తామని ప్రకటించిన ఇరాన్ మళ్లీ ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. శనివారం తాజాగా మళ్లీ మూసివేస్తున్నట్లు ప్రకటించింది. ఇరాన్ ఓడరేవులపై అమెరికా దిగ్భందనం ఉన్నంత వరకు హర్మ్యాజ్ జలసంధిని మూసివేసి రవాణాను అడ్డుకుంటామని ఇరాన్ అమెరికాను హెచ్చరించింది. అమెరికాతో ఇరాన్ అణు ఒప్పందానికి వచ్చే వరకు ఈ జలసంధి దిగ్భంధనం కొనసాగుతుందని ట్రంప్ ప్రకటించిన కొన్ని గంటల్లోనే ఇరాన్ హర్మ్యాజ్‌ని మూసివేస్తున్నట్లు ప్రకటించింది.కాగా, ట్రంప్ శనివారం 'కొన్ని మంచి వార్తలున్నాయని చెప్పుకొచ్చారు. బుధవారంలోగా ఒప్పందం కుదరకపోతే యుద్ధంలో కాల్పుల విరమణను పొడిగించకపోవచ్చని ఆయన అన్నారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం ఇరాన్ ఈ నిర్ణయం తీసుకుంది.

నిజమైన స్నేహం అనేది అద్దం వంటిది ఒకసారి పగిలిపోతే, మళ్ళీ అతికించినా ఆ పగుళ్ళు కనిపిస్తూనే ఉంటాయి. కానీ ప్రయోజనాల మీద నిలబడిన స్నేహం ఆ ప్రయోజనం తీరగానే మంచులా కరిగిపోతుంది. ఈ మాటల్లో ఎంతటి నిగూఢ సత్యం దాగి ఉందో కదా! మానవ జీవిత ప్రయాణంలో స్నేహం అనేది ఒక అమూల్యమైన ఆభరణం. పుట్టినప్పటి నుండి మరణం వరకు మనిషి ఒంటరిగా ఉండలేడు. తను నవ్వినా, ఏడ్చినా పక్కన ఒక తోడు ఉండాలని, తన చుట్టూ స్నేహితుల సందడి ఉండాలని ప్రతి మనిషి అభిలషిస్తాడు.



మనిషి జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగితే, అతడికి నిజమైన స్నేహితులు దొరకడం అంత కష్టమవుతుందట. ఎందుకంటే, ఆ స్థాయిలో ప్రతి చనువు వెనుక ఒక స్వార్థం, ప్రతి పలకరింపు వెనుక ఒక ప్రయోజనం దాగి ఉండే అవకాశం ఉంది. అందుకే రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తలు, సెలబ్రిటీలు బయట ఎంత ఆర్భాటంగా కనిపించినా, లోపల తీవ్రమైన ఏకాంతాన్ని (ౡశీఅవశ్రీఱఅవం) అనుభవిస్తారు. ఎవరిని నమ్మాలో, ఎవరు వెన్నుపోటు పొడుస్తారో తెలియని సందిగ్ధంలో వారు బతుకుతుంటారు. కానీ మన బాల్యపు స్నేహాలు అలా కాదు. పచ్చని పొలాల్లో పరుగెత్తిన రోజులు, స్కూలు బెంచీల మీద పంచుకున్న టిఫిన్ బాక్సులు, పరీక్షల టెన్షన్

# ఆత్మీయ అద్దమా? లేక అవసరాల అంగడా?

అయితే, రంగులమయమైన నేటి ఆధునిక సమాజంలో ఒక చేదు ప్రశ్న మనందరి మనసుల్లో తరచుగా మెదులుతూనే ఉంటుంది ,అసలు స్నేహం అంటే ఏమిటి? అది గుండె లోతుల్లోంచి పుట్టే హృదయపూర్వకమైన బంధమా? లేక అవసరాల పునాదుల మీద నిర్మించుకున్న వ్యాపార సంబంధమా? ఈ ప్రశ్నకు సమాధానం వెతుకుతూ మనం సమాజపు లోతుల్లోకి తొంగి చూసినప్పుడు, కొన్ని నివ్వెరపరిచే వాస్తవాలు మన ముందు సాక్షాత్కరిస్తాయి. గ్రీకు మహానీయుడు, తత్వవేత్త అరిస్టాటిల్ స్నేహాన్ని మూడు విభిన్న కోణాల్లో వర్గీకరించాడు. ప్రయోజనం కోసం ఏర్పడే స్నేహం (Utility) ఇక్కడ కేవలం ఒకరి వల్ల మరొకరికి ఏదో ఒక పని కావాలి. సంతోషం కోసం ఏర్పడే స్నేహం (Pleasure) వినోదం, కాలక్షేపం కోసం తోడుండటం. సద్గుణం ఆధారంగా ఏర్పడే స్నేహం (Virtue) ఒకరి వ్యక్తిత్వాన్ని మరొకరు గౌరవిస్తూ ఏర్పడేది. మొదటి రెండు రకాలు కేవలం పరిస్థితుల మీద ఆధారపడి ఉంటాయి. ఆ పరిస్థితులు మారినప్పుడు లేదా ఆనందం ఆవిరైనప్పుడు ఆ స్నేహం కూడా మాయమైపోతుంది. కానీ మూడవ రకమైన స్నేహం అంటే నిజమైన మానవీయ విలువల మీద, నిష్కల్మషమైన గౌరవం మీద నిలబడే బంధం అది కాలాతీతమైనది, శాశ్వతమైనది. అరిస్టాటిల్ వేల ఏళ్ళ క్రితం చెప్పిన ఈ సూత్రం నేటి హై-టెక్ యుగంలో కూడా అక్షర సత్యంగా నిలుస్తోంది. నేటి డిజిటల్ మాయాజాలంలో సోషల్ మీడియా వేదికలు మనకు వేల సంఖ్యలో స్నేహితులను (ఖీతీఱవఅం) పరిచయం చేస్తున్నాయి. వేలిముద్రతో మన భావాలను పంచుకోవచ్చు, వందల కొద్దీ లైకులు పొందవచ్చు. కానీ, మనసు గాయపడి విలవిల్లాడుతున్నప్పుడు, కళ్ళలో నీళ్లు సుడులు తిరుగుతున్నప్పుడు ఆ వేలమందిలో ఎంతమంది మన భుజం తట్టి నేనున్నాను అని ధైర్యం చెప్తారు? చాలా సందర్భాల్లో దీనికి సమాధానం మౌనమే. ఒక వ్యక్తికి పదవి ఉన్నప్పుడు, జేబులో డబ్బులు గలగలాడుతున్నప్పుడు చుట్టూ చేరే గుంపులు, ఆ పదవి పోగానే మంచులా కరిగిపోవడం మనం చూస్తూనే ఉంటాం. ఒక వ్యాపారి దివాలా తీసినప్పుడు, ఒక అధికారి రిటైర్ అయినప్పుడు, లేదా ఒక సినీ నటుడి గ్లామర్ తగ్గినప్పుడు నిన్నటి వరకు ఆత్మీయులుగా నటించిన వారే ముఖం చాటేస్తారు. ఇది చూసినప్పుడు స్నేహం అంటే కేవలం అవసరాల వేటయేనా? అనే సందేహం కలుగక మానదు. పువ్వు వికసించినప్పుడు తుమ్మెదలు వస్తాయి, అది వాడిపోయినప్పుడు అవే తుమ్మెదలు వేరే పువ్వులను వెతుక్కుంటాయి. అది తుమ్మెద స్వభావం. కానీ మనిషి తుమ్మెద కాదు కదా!

అయితే, సమాజంలో అంతా స్వార్థమే నిండి ఉందని భావించడం కూడా పొరపాటే. మనిషి స్వభావంలో ఉదారత, కరుణ, నిస్వార్థం అనే అద్భుతమైన గుణాలు కూడా ఉన్నాయి. మన పురాణాలను గమనిస్తే, కృష్ణార్జునుల మధ్య ఉన్న సాహచర్యం, రాముడు-సుగ్రీవుల మైత్రి, దారిద్ర్యంలో ఉన్నా కుచేలుని తన గుండెలకు హత్తుకున్న కృష్ణుని ప్రేమ ఇవన్నీ నిస్వార్థ స్నేహానికి హిమాలయ శిఖరాల వంటి ఉదాహరణలు. నేటి కాలంలో కూడా ఇలాంటి స్నేహితులు లేకపోలేదు. ఆర్థిక స్తోమత లేకపోయినా, తన మిత్రుడు ఆపదలో ఉన్నాడని తెలిసి రాత్రంతా ఆసుపత్రి కారిడార్లలో కంటిమీద కునుకు లేకుండా గడిపే స్నేహితులు మన మధ్యే ఉన్నారు. ప్రాణానికి ప్రాణమిచ్చే మిత్రుల కోసం తన సర్వస్వాన్ని ధారపోసే వారున్నారు. ఇలాంటి బంధం ప్రయోజనాల మీద కాదు, ఆత్మల అనుసంధానం మీద ఆధారపడి ఉంటుంది. ప్రయోజనం కోసం వచ్చే 'పారాచూట్' స్నేహితులకు, గుండెల్లో గూడు కట్టుకునే 'నిజమైన' స్నేహితులకు మధ్య తేడాను గుర్తించడం పెద్ద కష్టమేమీ కాదు. మీరు విజయపథంలో ఉన్నప్పుడు మాత్రమే మీ చుట్టూ ఉంటారు. వారికి ఏదైనా పని పడినప్పుడు మీ ఫోన్ నెంబర్ గుర్తుకు వస్తుంది. పని ముగియగానే వారు బిజీ అయిపోతారు. మీ అవసరాల కోసం కాదు, మీ సాన్నిహిత్యం కోసం వారు తపిస్తారు. మీరు విఫలమైనప్పుడు, లోకం మిమ్మల్ని వేలెత్తి చూపిస్తున్నప్పుడు వారు మీకు వెన్నెముకగా నిలుస్తారు. అవసరమైతే మీ తప్పును ముఖం మీద చెప్పి సరిదిద్దే ధైర్యం చూపిస్తారు. సమాజ శాస్త్రవేత్తలు ఒక విచారకరమైన సత్యాన్ని చెప్తారు.

లో ఒకరికొకరు చెప్పుకున్న పాఠాలు ఇవన్నీ ఏ స్వార్థం లేకుండా మొదలవుతాయి. జీవిత ప్రవాహంలో మనం ఎంత దూరానికి కొట్టుకుపోయినా, ఆ బాల్య స్నేహపు వేళ్ళు మాత్రం మన మనసులో పచ్చగానే ఉంటాయి. నీ విజయాన్ని చూసి సంతోషపడేవాడు స్నేహితుడు; నీ ఓటమిలో నీకు ధైర్యాన్ని నూరిపోసేవాడు అసలైన స్నేహితుడు. నేటి యువత స్నేహితులను ఎంచుకునే విషయంలో ఒక కొత్త దృక్పథాన్ని అలవరచుకోవాలి. ఒక వ్యక్తి వద్ద ఉన్న ఖరీదైన కారును చూసో, అతడి సామాజిక హోదాను చూసో స్నేహం చేయకండి. అతని సంస్కారాన్ని చూడండి. కష్టకాలంలో అతను స్పందించే తీరును గమనించండి. వంద మంది ప్రయోజన స్నేహితుల కంటే, ఒకే ఒక్క నిజాయితీ గల స్నేహితుడు మీ జీవితాన్ని స్వర్గం చేయగలడు. బైబిల్ చెప్పినట్లు, నిజమైన స్నేహితుడు గాయపరిచినా అది మేలు కోసమే, కానీ శత్రువు ముద్దు పెట్టుకున్నా అది ప్రమాదకరమే. చివరిగా చెప్పాలంటే, స్నేహం ప్రయోజనాల మీద ఆధారపడి ఉందా? అనే ప్రశ్నకు సమాధానం "అవును" మరియు "కాదు". ఈ ప్రపంచంలో రెండు రకాల మనుషులు ఉంటారు. కానీ మనం దేన్ని ఎంచుకుంటాం అనేదే ముఖ్యం. స్నేహం ఒక అగ్నిజ్వాల వంటిది. దానిని నిస్వార్థం అనే నెయ్యితో పోషిస్తే అది జీవితాంతం మనకు వెచ్చదనాన్ని, వెలుగును ఇస్తుంది. అదే నిర్లక్ష్యం చేస్తే క్షణాల్లో ఆరిపోతుంది. మనం మంచి స్నేహితుల కోసం వెతకడం కంటే, మొదట మనం ఇతరులకు ఒక నమ్మకమైన స్నేహితుడిగా మారాలి. మనం ఏది ఇస్తామో, అదే మనకు తిరిగి వస్తుంది. నిజమైన స్నేహాన్ని గౌరవించండి, దానిని ప్రాణప్రదంగా కాపాడుకోండి. ఎందుకంటే, ఈ కల్తీ లోకంలో కల్తీ లేని స్నేహం దొరకడం ఒక గొప్ప వరం!




డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169


## రెండోవిడత రైతుభరోసా
# విడుదలకు సిద్ధం

ముహూర్తం ఖరారైంది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది రైతులకు పెట్టుబడి సాయం అందనుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు సంక్షేమమే ధ్యేయంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. వానాకాలం సాగుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో రైతు భరోసా నిధులు విడుదల చేయాలని సీఎం నిర్ణయించారు. భూపాలపల్లి జిల్లా కాటారంలో ఈనెల 20వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ నిధులను విడుదల చేయనున్నారు. బటన్ నొక్కి నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదును జమ చేయనున్నారు. రెండో విడత నిధుల విడుదల ద్వారా రాష్ట్రంలోని మెజారిటీ రైతులకు లబ్ది చేకూరనుంది. ప్రతి ఎకరానికి రూ. 6,000 చొప్పున పెట్టుబడి సాయం అందనుంది. ఈ విడతలో 45,11,947 మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.50 కోట్ల ఎకరాలకు ఈ సాయం వర్తించనుంది. ప్రభుత్వం రైతు భరోసా కోసం భారీగా నిధులను వెచ్చిస్తోంది. దీనికి సంబంధించిన గణాంకాలు కింది విధంగా ఉన్నాయి. ఇప్పటికే ప్రభుత్వం రూ. 3,590 కోట్లను రైతుల ఖాతాల్లో సక్సెస్‌ఫుల్‌గా జమ చేసింది. 20వ తేదీన రూ. 5,653 కోట్లు జమ కానున్నాయి. మొత్తం 73 లక్షల మంది రైతులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుంది. మిగిలిన రైతుల కోసం మూడో విడత నిధులను విడుదల చేయడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించింది. విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే సమయంలో ఈ నగదు అందడం వల్ల రైతన్నలకు వడ్డీ వ్యాపారుల భారం తప్పుతుంది. నిధులు సకాలంలో అందడం వల్ల అన్నదాతలు సాగు పనులను వేగవంతం చేసే అవకాశం ఉంటుంది. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చే క్రమంలో రైతు భరోసా నిధుల విడుదలకు ప్రాధాన్యం ఇస్తోంది. కాటారం సభ వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యవసాయ రంగంలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.

## పులి బయటకు వస్తే.. ఎన్ని మేకలన మింగిందో చెబుతాం

పులి ఎన్ని ఆవులను మింగిందో చెబుతామని పేర్కొన్నారు. పులి ఆసరా తీసుకొని ఎన్ని పిల్లులు లాభపడ్డాయో బయటపెడుతామని వార్నింగ్ ఇచ్చారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జగిత్యాలలో పాల్గొననున్న మీటింగ్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో పులి ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని పేర్కొన్నారు. ఈ నెల 20వ తేదీన అన్ని విషయాలు బయటపెడతామని హెచ్చరించారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్ గౌడ్ మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య పోరాటంలో బీజేపీ పాత్రనే లేదని మహేశ్ గౌడ్ విమర్శలు చేశారు. బీజేపీ ఎంపీలు యాక్సిడెంటల్ లీడర్స్ అని ఆక్షేపించారు. మతాల మధ్య చిచ్చు, కులాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప బీజేపీ ఎంపీలకు ఏం తెలియదని సెటైర్లు గుప్పించారు. కర్ణాటక ఎంపీ తెలంగాణను కించపరిస్తే రాష్ట్ర బీజేపీ ఎంపీలు నిద్రపోయారా..? అని ధ్వజమెత్తారు. నలభై ఏళ్లలో కిషన్‌రెడ్డి ఒక్క బీసీ నాయకుడినైనా తయారు చేశారా..? అని ప్రశ్నించారు. మహిళా సాధికారతపై కాంగ్రెస్, బీజేపీకి చాలా తేడా ఉందని మహేశ్ కుమార్ గౌడ్ ప్రస్తావించారు. తొలి మహిళా ప్రధాని, రాష్ట్రపతిని చేసింది కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. సోమవారం మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలని.. కానీ ఈ బిల్లు ముసుగులో మోదీ ప్రభుత్వం డీ లిమిటేషన్ చేయాలనే ప్రయత్నం చేసిందని ఆగ్రహించారు. అక్రమంగా బిల్లును పాస్ చేయాలని కుట్ర చేశారని ఆరోపించారు. ఈ బిల్లు వీగిపోవడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి చెంపపెట్టు లాంటిదని విమర్శించారు. అహంకారంతో ఉంటామంటే నిన్నటిలా జరుగుతుందని అన్నారు.

## మూడుసార్లు గోదావరి పుష్కరాలు
# నిర్వహించే అదృష్టం

నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. అప్పటిలోగా పోలవరం పూర్తి చేస్తామని అన్నారు. గోదావరి పుష్కరాలను మూడోసారి నిర్వహించే అదృష్టం తనకే దక్కిందని అన్నారు. పుష్కరాల కంటే ముందుగానే పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో నిర్వహించిన స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో, 2024లో వచ్చిన మెజార్టీ ఎప్పుడూ చూడలేదని ప్రస్తావించారు. తెలిపారు. అమరావతి రాజధానిగా కేంద్రం ఓ బిల్లు తెచ్చిందని పేర్కొన్నారు. అమరావతి రైతుల త్యాగం మరువలేనిదన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి హయాంలో అన్న క్యాంటీన్లు మూసేసి, పేదలకు అన్నం లేకుండా చేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీలో గొడ్డలి పార్టీ ఉందని.. పేదల సమస్యలు పట్టవని ధ్వజమెత్తారు. పేదలకు కడుపునిండా అన్నం పెట్టడానికి జగన్ అండ్ కోకు మనసొప్పదని విమర్శించారు. పేదలకు అన్నం పెట్టలేని పార్టీలు ఉన్నా ఒక్కటే.. లేకున్నా ఒక్కటేనని ఆగ్రహించారు. అందరినీ నరుకుతామని చెప్పి, నరబలి ఇస్తామని ఆ పార్టీ శ్రేణులు అంటున్నాయని దుయ్యబట్టారు. ఇక్కడ ఉన్నది 1995 సీబీఎన్.. ఆ గొడ్డలి పార్టీ ఆగడాలను సాగనివ్వనని సీఎం హెచ్చరించారు. ఆడబిడ్డలను చట్టసభల్లో చూడాలనేదే తన ఆకాంక్ష అని చెప్పుకొచ్చారు. మహిళలకు వ్యతిరేకంగా పనిచేసే పార్టీలు మనుగడ సాగించలేకుండా చేయాలని అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని బాగు చేసే బాధ్యత తాను తీసుకుంటానని ఎన్నికల ముందు చెప్పానని తెలిపారు. 'మన ఇల్లు - మన వీధి - మన ఊరు' అనే ఆలోచన ప్రజలకు రావాలని సూచించారు. స్వచ్ఛాంధ్ర కోసం 15 నెలలుగా కష్టపడుతున్నానని పేర్కొన్నారు. ఈ శనివారం 'జలధార జలహారతి' అనే థీమ్‌తో ముందుకు వచ్చానని.. వంద రోజులు కార్యాచరణతో పనిచేస్తానని స్పష్టం చేశారు. త్వరలోనే రాష్ట్రంలో నూటికి నూరు శాతం చెత్తను సేకరించే బాధ్యతను తీసుకుంటామని తెలిపారు. చెత్తే మన సమస్య.. మన ఆరోగ్యానికి సమస్య అని చెప్పారు. 13 నగరాల్లో స్వీపింగ్ యంత్రాలు తెస్తున్నామని.. టెండర్లు పిలిచామన్నారు. సంక్షేమ కార్యక్రమాలకు పెద్దపీట వేస్తున్నామని వెల్లడించారు. సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశామని ఉద్ఘాటించారు. ప్రతీనెల పేదల సేవలో 60 లక్షల మందికి, ఏడాదికి రూ.33వేల కోట్లతో పెన్షన్లు ఇస్తున్నామని వివరించారు. ఆక్వాకల్చర్‌ను పరిశ్రమగా తీసుకెళ్లాలని సూచించారు. ఆక్వా కల్చర్‌తో కొంత కాలుష్య సమస్యలు వస్తున్నాయని ప్రస్తావించారు.

# మహిళా రిజర్వేషన్‌లో చిత్తశుద్ధి లేదు

(మొదటి పేజీ తరువాయి)

ఈ బిల్లుపై ప్రధాని మోదీకి నిజాయతీ లేదు. నిజాయతీగా మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువస్తే.. పార్లమెంట్‌లో అందరూ మద్దతు తెలిపేవారని అన్నారు. అయితే మహిళా బిల్లు పేరుతో డీలిమిటేషన్ బిల్లు తీసుకువచ్చి దక్షిణాదికి అన్యాయం చేయాలని చూశారు. ప్రధాని మోదీ.. ఉత్తర, దక్షిణ భారత్ మధ్య అంతరాలు సృష్టించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. మహిళా రిజర్వేషన్ల బిల్లుపై మాకు చిత్తశుద్ధి ఉంది. 2023 నాటి మహిళా బిల్లును పార్లమెంట్‌లో పెట్టాలి. ఆ బిల్లు పెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ఇందులోనూ ఎస్సీ, ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. మహిళా రిజర్వేషన్ల బిల్లు విషయంలో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని సీఎం రేవంత్ అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రధాని నరేంద్ర మోదీ సర్కార్ నిజాయితీగా తీసుకురాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. మూడు బిల్లుల పేరుతో డీలిమిటేషన్ అమలుకు కుట్ర చేశారని ఆరోపించారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ కుట్ర చేసిందని.. దక్షిణాదికి జరిగే అన్యాయాన్ని లోక్ సభ సాక్షిగా అడ్డుకున్నామని పేర్కొన్నారు. విపక్షాల ఐక్యతతో మోదీ సర్కార్ ఓడిపోయిందన్నారు. ఇది రాజకీయ ఓటమి కాదని, బీజేపీ విధానాల ఓటమి అంటూ వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఇప్పటికే పాసైందని.. చిన్న సవరణలతో రిజర్వేషన్లు అమలు చేయవచ్చని రేవంత్ అన్నారు. రిజర్వేషన్లు తొలగించేందుకే బీజేపీ కుట్ర చేసిందని.. బీజేపీకి 400 సీట్లు వచ్చి ఉంటే రాజ్యాంగాన్ని మార్చేవారని తీవ్రంగా మండిపడ్డారు. విపక్షాలపై బురద జల్లేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. 2023 మహిళా బిల్లును యథాతథంగా అమలు చేయాలని బీజేపీకి సూచించారు. అలా చేస్తే ఇండి కూటమి ఏకగ్రీవంగా మద్దతు ఇచ్చేందుకు సిద్ధమని ఆయన పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలను ఒప్పించి తీసుకువచ్చే బాధ్యత తనదని ఈ సందర్భంగా రేవంత్ హామీ ఇచ్చారు. మహిళా రిజర్వేషన్లపై తమకు చిత్తశుద్ధి ఉందని, యూపీ ఎన్నికల్లోపు వాటిని అమలు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. దీంతో ప్రజల్లో ఎవరికి మద్దతు ఉందో ప్రజాక్షేత్రంలోనే తేలుతుందని రేవంత్ రెడ్డి సవాల్ చేశారు. బిల్లును అడ్డుకోకుంటే డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసేవారని ధ్వజమెత్తారు. నార్త్, సౌత్ మధ్య అంతరాలు పెట్టే విధానం ఇకనైనా మార్చుకో వాలని బీజేపీకి సీఎం రేవంత్ రెడ్డి హితవుపలికారు. ఇకపోతే బీజేపీతో పొత్తు పెట్టుకున్న పార్టీల మనగడ భవిష్యత్తులో కష్టంగా ఉంటుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

# టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడిగా టి.డి. జనార్ధన్ నియామకం

## సర్వాణి లాబ్స్ ఎండీ డా. సూర్యదేవర రామకృష్ణ హర్షం

**క్రైమ్ మిర్రర్, హైదరాబాద్:** తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా సీనియర్ నాయకుడు టి.డి. జనార్ధన్ నియమితులవ్వడం పట్ల సర్వాణి లాబ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డా. సూర్యదేవర రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, పార్టీ పట్ల జనార్ధన్ చూపిస్తున్న నిబద్ధత, క్రమశిక్షణే ఈ పదవికి ఆయనను ఎంపిక చేసేలా చేశాయని తెలిపారు. సుదీర్ఘకాలంగా పార్టీకి వెన్నెముకగా ఉంటూ, నిశ్శబ్దంగా తన బాధ్యతలను నిర్వహిస్తున్న జనార్ధన్ సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా జయప్రద ఫౌండేషన్ ద్వారా ఆయన చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. పేదలకు అందిస్తున్న చేయూతతో పాటు, విద్య మరియు వైద్య రంగాల్లో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. జనార్ధన్ అనుభవం, నాయకత్వ పటిమ పార్టీ బలోపేతానికి మరింత దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నిస్వార్థ సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఆయనకు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు లభించాలని డా. సూర్యదేవర రామకృష్ణ ఆకాంక్షించారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 ఆదివారం 19-4-2026

# ప్రజా పాలన -ప్రగతి ప్రణాళికను సమర్థవంతంగా నిర్వహించాలి




**వసతి గృహాలలో మరమత్తు పనులను చేపట్టాలి..**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 18,క్రైమ్ మిర్రర్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ...99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం,పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని,వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు.విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు.స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని 85 ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీ గురుకులాలలో, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మత్తు పనులు చేపడుతామని, విద్యార్థులకు వివిధ విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని, స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడతామని, రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,ఈడి యస్.సి కార్పొరేషన్అధికారి శ్యాంసుందర్ ,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాహితీ,ఎంపీడీవోలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## జనగణనలో సమగ్ర వివరాలు సేకరించాలి

**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** జనగణన-2027'లో భాగంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు సమగ్ర వివరాలు సేకరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. నూతనకల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏంయుమరేటర్స్ సూపర్వైజర్స్ కు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించారు. తొలుత చేపట్టే హౌస్ లిస్టింగ్ ప్రక్రియలో ఏ ఒక్క ఇంటినీ వదిలిపెట్టవద్దని సూచించారు. వివరాలన్నీ సీఎంఎంఎస్ పోర్టల్ మొబైల్ యాప్లో పక్కాగా నమోదు చేయాలన్నారు. శిక్షణలో సందేహాలను నివృత్తి చేసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ పి.శ్రీనివాసరావు ఎంపీడీవో పి.సునీత, ఎంఈఓ రాములు నాయక్ ,స్థానిక సర్పంచ్ మహేశ్వరం మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాల్వాయి స్రవంతి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు

ప్రముఖులను కలిసిన స్రవంతి రెడ్డి

**శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు**



మునుగోడు క్రైమ్ మిర్రర్ : బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు..కేటీఆర్ లను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు..మునుగోడు మండలము నుండి ప్రజాప్రతినిధులు ,నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.అభిమానులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు..మేకల శ్రీనివాస్ రెడ్డి, మారగోని అంజయ్య గౌడ్,పాల్వాయి వెంకట్ రెడ్డి,గజ్జెల బాలరాజు గౌడ్, పొలగొని సైదులు గౌడ్,సునీల్ ,సురేష్ అభిమానులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

## తెలంగాణ ప్రజానీకానికి తేజస్వి సూర్య క్షమాపణ చెప్పాలి.

**తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి**



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఉద్యమాన్ని అవహేళన చేస్తూ, తెలంగాణ ఏర్పాటును కించపరుస్తూ నిండు పార్లమెంటు సాక్షిగా మొన్న బిజెపి ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పాటుతో పోల్చడాన్ని తెలంగాణ ఉద్యమకారులం ఖండిస్తున్నామని తెలంగాణ ఉద్యమకారులు కట్టెల లింగస్వామి, ఎస్ కే మున్నా, గుండెల లింగస్వామి గరిశే మహేష్ లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ చరిత్ర మహోన్నత చరిత్ర అని 1969 నుండి 2014 వరకు అనేకమంది త్యాగాలతో ఏర్పాటైన ఉద్యమం అని వారన్నారు. ప్రపంచవ్యాప్త ప్రజా ఉద్యమాల్లో తెలంగాణ ఉద్యమ చరిత్ర కూడా నిలుస్తుందని వారన్నారు. మహత్తర సకలజనుల సమ్మె పోరాటం, మిలియన్ మార్చ్, సాగరహారం మొదలైన ఉద్యమ పోరాట రూపాలు అవి దేశాన్ని, దేశ ప్రజానీకాన్ని ఆలోచింపజేసిన ఉద్యమాలని వారన్నారు. అట్లాంటి త్యాగాలతో కూడిన మహత్తర తెలంగాణ ఉద్యమాన్ని కించపరుస్తూ పాకిస్తాన్ ఏర్పాటుతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పడుతూ పోల్చడాన్ని దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు అన్ని పార్టీల నాయకులు ఖండించాలని వారన్నారు. ఆనాడు ఒకటి రెండు ప్రాంతీయ పార్టీలు తప్ప జాతీయ పార్టీలన్నీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి మద్దతు ఇచ్చాయని అందులో జాతీయ పార్టీ అయిన బిజెపి కూడా మద్దతిచ్చి పోరాటాలు నిర్వహించిందని ఆ విషయం బిజెపి ఎంపీగా ఉన్న తేజస్వి తెలుసుకోవాలని వారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు అది ముమ్మాటికి ప్రజా ఉద్యమం ద్వారా ప్రజాస్వామ్య బద్ధంగా రాజ్యాంగ విలువలకు కట్టుబడి ఏర్పాటైనదని అట్లాంటి మహత్తర తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును పాకిస్తాన్ ఏర్పాటుతో పోల్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వారన్నారు. తెలంగాణ ప్రజానీకానికి బీజేపీ ఎంపీ తేజస్వి కుమార్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మహిళా బిల్లుకు కాంగ్రెస్ అడ్డుగోడ?

**నేలకొండపల్లిలో బీజేపీ ఆగ్రహ జ్వాలలు**

**పొట్టి శ్రీరాములు సెంటర్లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం అడ్డుకున్న పోలీసులు**

**మహిళల హక్కులను కాంగ్రెస్ తుంగలో తొక్కిందని మండిపాటు**



**క్రైమ్ మిర్రర్ పాలేరు (ఏప్రిల్ 18):** మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే మహిళా బిల్లును అడ్డుకోవడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆరోపిస్తూ బీజేపీ నాయకులు నేలకొండపల్లిలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పొట్టి శ్రీరాములు సెంటర్లో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయబోగా పోలీసులు అడ్డుకోవటంతో తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకుడు నున్నా రవికుమార్ మాట్లాడుతూ, దేశ జనాభాలో సగభాగమైన మహిళలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ప్రధాని నరేంద్ర మోడి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని కాంగ్రెస్ అడ్డుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. మహిళల అభివృద్ధి, సాధికారతపై పెద్ద పెద్ద మాటలు చెప్పే కాంగ్రెస్, అసలు సమయంలో మాత్రం మహిళల హక్కులకు విరుద్ధంగా వ్యవహరించడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మహిళల ఆశయాలను నీరుగార్చిందని తీవ్రంగా దుయ్యబట్టారు. దశాబ్దాలుగా మహిళలు పోరాడుతున్న రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవడం ద్వారా కాంగ్రెస్ మహిళల మనోభావాలను దెబ్బతీసిందని పేర్కొన్నారు. మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అదే మహిళల హక్కులను నిర్లక్ష్యం చేయడం అత్యంత దురదృష్టకరమని, ఈ వైఖరిని దేశవ్యాప్తంగా మహిళలు ఖండిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మహిళలే కాంగ్రెస్కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.మహిళల గౌరవం, సమాన హక్కుల కోసం బీజేపీ కట్టుబడి ఉందని, అన్ని పక్షాలను ఏకం చేసి మహిళా బిల్లును తప్పనిసరిగా ఆమోదింపజేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో మండల బీజేపీ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ తో పాటుగా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా వ్యతిరేక కాంగ్రెస్, దాని తోక పార్టీలను దేశం నుండి తరిమికొట్టాలి

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి**

**బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం**



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** పార్లమెంటులో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించాలని బిల్లును కేంద్ర ప్రవేశపెడితే ఆ మహిళా రిజర్వేషన్ బిల్లును కాంగ్రెస్ పార్టీ, దాని తోక పార్టీలు వ్యతిరేకించినందుకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాజు గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా దోనూరు వీరారెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించి మహిళా సాధికారత దిశగా ప్రధాని నరేంద్ర మోడీ అడుగులు వేస్తుంటే మహిళా వ్యతిరేక శక్తులు మహిళలను కేవలం వంటింటి కుందేలుగా చూస్తూ వారి ఓట్లతోటి గద్దెనెక్కి వారిని ఉచిత బస్సులకు పరిమితం చేయాలని కుయుక్తులతో కాంగ్రెస్ పార్టీ ఇవాళ పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకం చేయడం అనేది మహిళలను తీవ్రంగా అవమానించినట్టుగా భారతీయ జనతా పార్టీ పర్యనిస్తుంది . అనంతరం బిజెపి పార్టీ మండల శాఖ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎలాంటి ఎన్నికలు వచ్చినా మహిళా మణులందరూ కాంగ్రెస్కు వ్యతిరేకంగా భారతీయ జనతా పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు .

**మహిళా సాధికారత అనేది..**

కేవలం బిజెపి పార్టీ తో మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు భాస్కర నరసింహ గౌడ్,జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి,మండల ప్రధాన కార్యదర్శి చిలివేరు వెంకటేష్,సర్వేల్ ఉపసర్పంచ్ కట్కూరి భాస్కర్ గౌడ్,మండల నాయకులు కట్కూరి లక్ష్మీ వెంకటేష్ గౌడ్, భూసా శీను,బీజేవైఎం మండల అధ్యక్షులు ఉష్కాగుల గిరిబాబు గౌడ్ బిజెపి సీనియర్ నాయకులు గొల్లూరి యాదగిరి సాగర్, నెల్లికంటి శ్రీశైలం యాదవ్,సూరపల్లి జవహర్, మూడవ వార్డు సభ్యులు సింగం బిక్షపతి,అచ్చిని రవి,అచ్చిని ప్రవీణ్, శిఖలంమెట్ల వెంకటేష్ మరియు బిజెపి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు



## మునుగోడులో బీజేపీ నిరసన

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** మహిళల సాధికారతకు అడ్డంకి గా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా బీజేపీ మండల అధ్యక్షుడు పెంబల్ల జానయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు..కాంగ్రెస్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జిల్లా, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కో ఆప్షన్ సభ్యుల ప్రమాణస్వీకారం

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన కోఆప్షన్ సభ్యుల ప్రమాణస్వీకారం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యులు గోవిందు కొండయ్య, జంగారెడ్డి, సరిత, రాజు లతో ప్రమాణ స్వీకారం నిర్వహించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ... గ్రామాభివృద్ధికి పాలకమండలి తరఫున కోఆప్షన్ సభ్యులను అనుకోవడం జరిగిందన్నారు. గ్రామంలో అభివృద్ధి పనులు పాలకవర్గం అందరూ కష్టపడి గ్రామానికి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని సూచించారు.



# సామ్రాజ్యవాదం,యుద్ధోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడాలి





## ఆర్థిక రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** అమెరికా,ఇజ్రాయిల్ రెండు దేశాలు కలిసి ఇరాన్ పై జరుపుతున్న యద్ధం కేవలం రెండు దేశాల మధ్య జరిగే ఘర్షణ కాదని,ఇది పెట్టుబడిదారీ విధానం యొక్క అనివార్య ఫలితమని ప్రముఖ ఆర్థిక,రాజకీయ విశ్లేషకులు డాక్టర్ అందె సత్యం స్పష్టం చేశారు.శనివారం స్థానిక సుందరయ్య భవన్ లో జిల్లా రాజకీయ విద్యా విభాగం కన్వీనర్ బండారు రమేష్ అధ్యక్షతన మారుతున్న ప్రపంచం – సోషలిజం ప్రాధాన్యత అనే సెమినార్ లో అందె సత్యం మాట్లాడుతూ యుద్ధాలు ప్రధానంగా లాభాల కోసం,మార్కెట్ల కోసం మరియు వనరుల కోసం జరుగుతాయని,సామ్రాజ్యవాద దశలో పెట్టుబడిదారీ దేశాలు కొత్త మార్కెట్లు,చౌకైన ముడి పదార్థాలు మరియు పెట్టుబడికి అనుకూలమైన ప్రాంతాల కోసం పోరాడతాయన్నారు.దేశీయంగా ఉన్న తీవ్రమైన వర్గ వైరుధ్యాలు,ఆర్థిక సంక్షోభాలు,నిరుద్యోగ సమస్యల నుండి ప్రజల దృష్టిని మరల్చడానికి పాలకవర్గాలు యుద్ధోన్మాదాన్ని ప్రేరేపిస్తాయన్నారు.యుద్ధాల వల్ల ఆయుధాల తయారీ కంపెనీలు భారీ లాభాలను పొందుతాయని ఈ కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తారు అని చెప్పారు.యుద్ధోన్మాదం కార్మికవర్గ అంతర్జాతీయవాదాన్ని దెబ్బతీస్తున్నదని,కార్మికులు తమ సొంత దేశ పాలకుల వెనుక నిలబడేలా చేసి, వారి వర్గ శత్రువును గుర్తించకుండా అడ్డుకుంటుందన్నారు.నేడు సోషలిస్టు దేశాలు యుద్ధోన్మాదానికి వ్యతిరేకంగా చర్చలు,దౌత్యం మరియు శాంతియుత సహజీవనాన్ని సమర్థిస్తున్నాయన్నారు.యుద్ధాలు దేశభక్తి వల్లనో,జాతీయ గౌరవం వల్లనో రావని పెట్టుబడిదారీ వ్యవస్థలో లాభాల రేటు పడిపోయినప్పుడు,కొత్త మార్కెట్లు,చౌకైన ముడి పదార్థాలు,శ్రమశక్తిని దోచుకోవడానికి,పెట్టుబడిని పెట్టుబడిగా మార్చడానికి మాత్రమే సామ్రాజ్యవాద దేశాలు యుద్ధాలకు దిగుతాయన్నారు.అనంతరం జిల్లా రాజకీయ విద్యా విభాగం సభ్యులు బోడపట్ల రవీందర్ గారు తెలుగులో అనువదించిన భగత్ సింగ్ ఒక సమగ్ర అవగాహన అనే ఒక పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ ఆవిష్కరణలో సిపియం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ ప్రజల మధ్య విభేదాలు సృష్టించి,యుద్ధోన్మాదాన్ని రెచ్చగొట్టి లాభాలు పొందే సామ్రాజ్యవాద ధోరణిని భగత్ సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారని,మతం పేరుతో ప్రజలను విభజించడాన్ని,మతోన్మాదాన్ని ఆయన ఖండించారని అన్నారు.భగత్ సింగ్ స్ఫూర్తితో సమానత్వం,కుల మత రహిత సమాజ నిర్మాణం కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపియం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,నాయకులు బుగ్గవీటి సరళ,బండి పద్మ,యర్రా శ్రీనివాసరావు,మెరుగు సత్యనారాయణ,రాజకీయ విద్యా విభాగం సభ్యులు మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఒంటరి మహిళ ఆత్మహత్య



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** ఆర్ ఎన్ రెడ్డి ద్వారకామాయి కాలనీలో అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒంటరి మహిళ ఆత్మహత్యకు పాల్పడింది. మీర్పేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రికి చెందిన అనురాధ అలియాస్ మంగ వయస్సు 33 సంవత్సరాలు, ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ద్వారకామాయి కాలనీలో అద్దెకు ఉంటున్న ఈ మహిళ ఈనెల 13 నుంచి కనిపించలేదని 16న ఇంట్లో నుండి దుర్వాసన రావడంతో ఇంటి యజమానులు వెళ్లి చూడగా సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని గుర్తించి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మోడీ తల వంచితే దేశం తలవంచదు...అమెరికా ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

**భారీ ఎత్తున బైక్రాలితో ధర్నా చౌక్ కి బయలుదేరిన కాంగ్రెస్ యూత్ నాయకులు**

**జెండా ఊపి ర్యాలీని ప్రారంభించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** మోడీ తల వంచితే దేశం తలవంచదు అనే నినాదంతో, అమెరికా ట్రేడ్ డీల్ ఒప్పందాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలన్న డిమాండ్ మేరకు శనివారం ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద యూత్ కాంగ్రెస్ నాయకులందరూ ఏకమై ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీతో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి బయలుదేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి బైక్ ర్యాలీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం సీనియర్ నాయకుడు ఎండి మోయిజ్, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ తీరుపై భాజపా నిరసన జ్వాల

**కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లు వ్యతిరేకి...**

**బీజేపీ మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్**



**చౌటుప్పల్, ఏప్రిల్ 18, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ పార్టీ మహిళా బిల్లు వ్యతిరేకి అని బిజెపి మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ అన్నారు. శనివారం మహిళా సాధికారిత బిల్లుకు అడ్డంకిగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఖరిని తీవ్రంగా ఖండిస్తూ చౌటుప్పల మండలంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా చౌటుప్పల్ బస్టాండ్ కి ఎదురుగా జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమంను చేపట్టారు. మహిళా రిజర్వేషన్ బిల్లు పై కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరిని ప్రదర్శిస్తూ, మహిళలకు న్యాయం చేయకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుపడుతుందన్నారు. మహిళలకు సమాన హక్కులు కల్పించడలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదనే విషయం ఈ సంఘటన ద్వారా నిజమైందన్నారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు . ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, రమణ గోని శంకర్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి,ఆల చిరంజీవి,బుడ్డ సురేష్,యాస అశోక్ రెడ్డి,ఉడుగు వెంకటేశం గౌడ్, పాలకుర్ల జంగయ్య గౌడ్, ఉబ్బు బుచ్చయ్య, గోష్క నీరజ, బర్మా నాగరాణి,కడెం భాగ్యమ్మ, బోడిగే పద్మ,కట్ట కృష్ణ,దిండు భాస్కర్,లగోని పాండు,కొయ్యాడ స్వామి గౌడ్,ఓరకంటి భాను, అమృత దశరథ,మధు, లింగస్వామి, బతరాజు వెంకటేష్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో 'శ్రమదానం కార్యక్రమం': స్వచ్ఛత దిశగా ముందడుగు



**బాలానగర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** బాలానగర్ పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా బాలానగర్ పోలీసులు శనివారం 'శ్రమదానం' కార్యక్రమాన్ని నిర్వహించారు. స్టేషన్ పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించి, పచ్చదనాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. బాలానగర్ సీఐ నరసింహ రాజు పర్యవేక్షణలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎస్సైలు హాజీ మియా, వినోద్ కుమార్, ఇతర పోలీస్ సిబ్బంది స్వచ్ఛందంగా పాల్గొన్నారు. స్టేషన్ ఆవరణలో ఏళ్ల తరబడి నిలిచిపోయిన పాత వాహనాలను క్రమపద్ధతిలో అమర్చారు. అలాగే పేరుకుపోయిన చెత్తను వేరు చేసి, పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా సీఐ నరసింహ రాజు మాట్లాడుతూ.. కేవలం పోలీస్ స్టేషన్లే కాకుండా, ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం మానసిక ప్రశాంతతను ఇవ్వడమే కాకుండా, పనితీరును మెరుగుపరుస్తుంది. ఈ స్వచ్ఛత కార్యక్రమం నిరంతరం కొనసాగుతుంది. ప్రజలు కూడా తమ పరిసరాలను క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుకోవడంలో చొరవ చూపాలని సీఐ నరసింహ రాజు కోరారు.ఈ కార్యక్రమం ద్వారా బాలానగర్ పోలీస్ స్టేషన్ ఇప్పుడు మరింత క్రమబద్ధంగా, ప్రజలకు అనుకూలమైన వాతావరణంతో కనిపిస్తుందని, పౌరులు కూడా ఇటువంటి సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎన్ఎస్ కేకే స్కూల్‌లో 'అరైవ్ అలైవ్' కార్యక్రమం...

**రోడ్డు భద్రతపై విద్యార్థులకు కీలక సందేశాలు: అదనపు డీసీపీ సుదర్శన్**





**బాలానగర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని బాలానగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఫిరోజ్ గూడలోని ఎన్ఎస్ కేకే హై స్కూల్‌లో "అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత, డ్రగ్స్ అవగాహన" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సిఐ నర్సింహా రాజు నాయకత్వం వహించగా, పోలీస్ అధికారులు, వైద్య నిపుణులు, స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిన్న వయస్సు నుంచే విద్యార్థుల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన, డ్రగ్స్ దుష్ప్రభావాలపై జాగ్రత్తలు బాధ్యతాయుత ప్రవర్తన పెంపొందించి, వారిని భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమం లక్ష్యంగా పోలీసులు తెలిపారు. స్కూల్ ప్రిన్సిపాల్ సందేశం స్కూల్ ప్రిన్సిపాల్ ఎమ్. సునీత అతిథులను స్వాగతిస్తూ, విద్యార్థుల్లో సామాజిక బాధ్యత పెంపొందించేందుకు పోలీసుల ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని అభినందించారు. అదనపు డీసీపీ సుదర్శన్ కీలక సూచనలు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రాణాల విలువను గుర్తించాలి, రోడ్లపై బాధ్యతాయుతం గా ప్రవర్తించాలి, డ్రైవింగ్ సమయంలో మొబైల్ వినియోగం ప్రమాదకరం, దీర్ఘ ప్రయాణాల్లో ప్రతి 2 గంటలకు విరామం తీసుకోవాలి, సీటుబెల్ట్, హెల్మెట్ తప్పనిసరి అన్నారు. అలాగే, ఇటీవల యువతలో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.


**ట్రాఫిక్ భద్రతపై అవగాహన**

ఈ కార్యక్రమంలో అధికారులు విద్యార్థులకు హెల్మెట్ ప్రాముఖ్యత ట్రాఫిక్ నియమాల పాటింపు

బాధ్యతాయుత డ్రైవింగ్ గురించి స్పష్టంగా వివరించారు. సిఐ నర్సింహా రాజు సందేశం "విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు. రోడ్డు భద్రత, క్రమశిక్షణ, బాధ్యతపై అవగాహన పెంపే నిజమైన విద్య" అని తెలిపారు. రోడ్లపై తీసుకునే ప్రతి నిర్ణయం సమాజంపై ప్రభావం చూపుతుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్సి హాస్పిటల్ వైద్య నిపుణులు డా. హరినాథ్ బాలానగర్ ట్రాఫిక్ సిఐ శ్రీనివాస్ డిఐ సక్రమ్, ఎస్ఐ సరిత రెడ్డి, ఎస్ఐ హాజీ మియా స్కూల్ టీచర్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

# రోజుకు ఎంత కూలో తెలియని అయోమయంలో
# ఉపాధి హామీ కార్మికులు

### మోడీ పాలనలో ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేదు

### చట్ట రక్షణ కోసం, సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదాం

### తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**తుర్కపల్లి, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీలు ఐదు వారాలు పనిచేసిన రోజుకు ఎంత కూలీ వస్తుందో తెలియని అయోమయంలో ఉపాధి హామీ కార్మికులు ఉన్నారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఆవేదన వెలిబుచ్చారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నుండి ఉపాధి హామీ చట్టానికి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. మోడీ తీసుకొచ్చిన జిరాంజీ చట్టాన్ని రద్దుచేసి పాత ఉపాధిహామీ చట్ట రక్షణ కోసం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడుదామని వారు పిలుపునిచ్చారు. శనివారం తుర్కపల్లి మండలం ముల్కలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్న అనంతరం నర్సింహ మాట్లాడుతూ 2005లో చట్టం వచ్చినప్పుడు కార్మికుల రక్షణ కోసం అనేక హక్కులను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో కల్పించారని తెలిపారు. కాని మోడీ ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన విబి- జి రామ్ జి చట్టంలో కార్మికులకు సంబంధించిన హక్కులు మొత్తం కూడా తీసి వేసారని తెలిపారు. ఆనాడు ఉపాధి హామీ కార్మికులకు పనిముట్లు ఇచ్చి, తాగడానికి నీళ్లు, నీడ కోసం టెంట్, మెడికల్ కిట్టు, ఎంత కూలీ వస్తుందో తెలియజేయడానికి పె స్లిప్పులు, వారం వారం డబ్బులు చెల్లింపు, వేసవిలో అదనంగా డబ్బుల చెల్లింపు చేసేవారని కానీ మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాటన్నింటినీ రద్దు చేశారని విమర్శించారు. దీనితో ఉపాధి హామీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ ప్రాణాలను కూడా కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించి, 200 రోజుల పని దినాలకు పెంచి, రోజూ కూలీ ఎనిమిది వందలకు పెంచాలని నర్సింహ డిమాండ్ చేశారు.



ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో నూటికి 95 శాతం మహిళలు పాల్గొంటున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకం వచ్చిన తర్వాతనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో అనేక మార్పులు వచ్చాయని కరోనా కష్టకాలంలో కూడా ఉపాధి హామీ ఉపాధిని చూపి ప్రజలను రక్షించిందని తెలిపారు. ఇలాంటి రక్షణ కవచంగా ఉన్న ఉపాధి హామీని కొత్త కొత్త జీవోల పేరుతో మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేయాలని కుట్ర చేస్తుందని విమర్శించారు. ఈ కుట్రలను గ్రామీణ మహిళలు సంఘటితంగా ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, సిఐటియు మండల కన్వీనర్ తూటి వెంకటేశం రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య సిఐటియు జిల్లా నాయకులు గడ్డమీది నరసింహ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు సిల్వర్ పెంటయ్య, గుండెబోయిన వెంకటేశం ఫీల్డ్ అసిస్టెంట్ ఎఫ్ ఏ సుజాత మేటు కోట బిక్షపతి ఉపాధి హామీ కూలీలు భూక్య లక్ష్మి సంతోష యాకూబ్ నరసమ్మ పెంటమ్మ నర్సింలు బాల్ నరసింహ రాజు నరేష్ తదితరులు పాల్గొన్నారు



## పౌష్టికాహారం తోనే ఆరోగ్యం

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** నూతనకల్ మండలం తాళ్లసింగారం అంగన్వాడీలో శనివారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ శ్రీవాణి పాల్గొని మాట్లాడుతూ గర్భిణులు క్రమం తప్పకుండా పాలు, గుడ్లు, ఆకుకూరలు, పండ్లు తీసుకోవడం వల్ల ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వవచ్చని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బలవర్ధకమైన ఆహారాన్ని మరియు సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈనాటి కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మ అంగన్వాడీ టీచర్లు రమణ,ఇందిర,యాదమ్మ,సునిత తదితరులు పాల్గొన్నారు.

## సంఘం పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తే బహిష్కరణ ఖాయం!

### సంఘాన్ని వాడుకుంటే ఊరుకోం...టిడిఎస్ఎస్ ఘాటు స్పందన



**బాలానగర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ దళిత సంక్షేమ సంఘం పేరును దుర్వినియోగం చేస్తూ, తాను వ్యవస్థాపక అధ్యక్షుడినని ప్రకటించుకున్న ఆదిముల్ల రాము ప్రచారం పూర్తిగా అసత్యమని టిడిఎస్ఎస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శనివారం బాలానగర్ రాజుకాలనీ కమ్యూనిటీ హాల్‌లో జరిగిన అత్యవసర సమావేశంలో సంఘం నాయకత్వం ఏకగ్రీవంగా ఈ అబద్ధపు ప్రచారాన్ని ఖండిస్తూ, ఇది కేవలం వ్యక్తిగత ప్రచారం కోసం చేసిన కుట్రగా పేర్కొంది. సంఘం ముఖ్య సలహాదారుడు నల్లా విల్సన్ మాట్లాడుతూ, సంఘం స్థాపనలో నిజంగా కృషి చేసిన వారిని పక్కనబెట్టి, ఎప్పుడూ కనిపించని వ్యక్తి ఒక్కసారిగా వ్యవస్థాపకుడినని చెప్పుకోవడం దురుద్దేశపూరిత చర్యయని మండిపడ్డారు. సలహాదారులు మల్లిగారి లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు కలమూరి శ్రీనివాస్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహంకాళి శివశంకర్ తదితరులు మాట్లాడుతూ ఇది సంఘాన్ని దెబ్బతీయడానికి పన్నిన పథకం తప్ప మరేమీ కాదని స్పష్టం చేశారు. ఈ నెల 14న శోభనా బస్ స్టాప్ వద్ద జరిగిన డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఉదాహరణగా చూపుతూ, అసలు కార్యక్రమం నిర్వహణలో శ్రమించిన నాయకులను పక్కన పెట్టి, కొందరు వ్యతిరేక వర్గాలు ముందే వచ్చి ఎమ్మెల్యేతో కలిసి కార్యక్రమాన్ని తమదిగా చూపించుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఈ ఘటనను ఉపయోగించుకుని ఆదిముల్ల రాము తాను వ్యవస్థాపకుడినని ప్రచారం చేసుకోవడం సంఘాన్ని అవమానపరచడమేనని మండిపడ్డారు. సంఘం ఏర్పాటైన ప్రారంభ దశలో అడాక్ కమిటీలోనూ లేని వ్యక్తి, ఇప్పుడు వ్యవస్థాపకుడిగా చెప్పుకోవడం ఎంత వరకు సమంజసం? అని నాయకులు ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక స్పష్టమైన కుట్ర ఉందని, సంఘం ప్రతిష్టను దెబ్బతీయడానికి కొన్ని శక్తులు కదిలిపోతున్నాయని తీవ్రంగా విమర్శించారు.ఇకపై సంఘం పేరుతో సంఘానికి వ్యతిరేకంగా లేదా చెడ్డ పేరు తీసుకువచ్చే విధంగా ఎవరైనా వ్యవహరించినా, ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి సంజాయిషులు అడగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ఆదిముల్ల రామును సంఘం నుండి మాత్రమే కాకుండా, ప్రాథమిక సభ్యత్వం నుండి కూడా బేషరతుగా బహిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.సంఘం అనేది వ్యక్తులది కాదనీ, ఆశయాలదని దానిని వ్యక్తిగత ప్రచారం కోసం వాడుకునే ప్రయత్నం చేసిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించంబోమని వారు హెచ్చరించారు.

## ఆస్క్ పాలిటెక్నిక్ ఉచిత కోచింగ్ సెంటర్ లో మెటీరియల్ పంపిణీ



**కోదాడ, ఏప్రిల్ 18 క్రైమ్ మిర్రర్ :** అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం(ఆస్క )ఆధ్వర్యంలో ఎమ్మెస్ కళాశాలలో నిర్వహించబడుతున్న ఉచిత పాలిటెక్నిక్, టిజి ఆర్జెసి కోచింగ్ సెంటర్ లో స్టడీ మెటీరియల్ పంపిణీ పంపిణీ కార్యక్రమాన్ని ఆస్క సభ్యుల ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆస్క అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య, సివిల్ కానిస్టేబుల్‌కుర్రి నాగరాజు పాల్గొని విద్యార్థులకు వారి చేతుల మీదుగా అంద చేయడం జరిగింది.ఈ సందర్భంగా మాట్లాడుతూ డా, బిఆర్ అంబేద్కర్ చెప్పినట్లుగా పే బ్యాక్ టు సొసైటీ లో భాగంగా ఈ కోచింగ్ సెంటర్ ని అందరి సహకారంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా మంచి అనుభవం విద్యార్హతలు ఉన్న ఉపాధ్యాయులచే బోధన చేస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసి మంచి ఫలితాలు సాధించాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు, కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి, బొడ్డు హుస్సేన్, చేకూరి రమేష్, మేళ్లచెరువు వీరభద్రం,కోర్స్ కో-ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, మాతంగి సురేష్,కనుకు శ్రీకాంత్, అన్నేపాక. మహేష్, ఎం భవ్యశ్రీ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రని ప్రారంభించిన చండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

### సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పిఎసిఎస్ నారాయణపూర్ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చండూర్ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కరెంటోత్ శ్రీనివాస నాయక్, దోనూరి జైపాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి, వార్డ్ సభ్యులు సూర పెల్లి వెంకటేష్, మందుగుల బాలకృష్ణ, చండూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, వ్యవసాయ అధికారులు, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నేడు ప్రగతినగర్‌లో ‘హిందూ సమ్మేళనం’

### భారీగా తరలిరావాలని నిర్వాహకుల పిలుపు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 19 (క్రైమ్ మిర్రర్):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, కుత్బుల్లాపూర్ జోన్ పరిధిలోని నిజాంపేట్ సర్కిల్ ప్రగతినగర్ ఇప్పుడు ఆధ్యాత్మిక వేదికగా మారనుంది. వాసవి లేఅవుట్‌లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నేడు (ఆదివారం) సాయంత్రం 5 గంటలకు భారీ ‘హిందూ సమ్మేళనం’ నిర్వహించనున్నట్లు నిర్వాహక కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. హిందూ ధర్మ పరిరక్షణ, సామాజిక ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ సమ్మేళనానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తయ్యాయి. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి నియోజకవర్గంలోని ప్రజలు, భక్తులు, ధార్మిక సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనం ద్వారా మన సంస్కృతి, సంప్రదాయాల వైశిష్ట్యాన్ని చాటిచెప్పాలని, ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని వారు కోరారు.

## పోరస్ ప్లాంట్ లో ఘనంగా అగ్ని మాపక వారోత్సవాలు 2026



**కోదాడ ఏప్రియల్ 18 క్రైమ్ మిర్రర్ :** మండల పరిధిలోని నల్లబండగూడెం లో గల పోరస్ ఫ్యాక్టరీ నందు 2026 అగ్ని భద్రత వారోత్సవాలు నిర్వహించారు.ఈకార్యక్రమాన్ని అగ్నిమాపక అధికారి డాక్టర్ కే బాబు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు అగ్ని భద్రతపై అవగాహనా పెంచుకోవాలని, అలాగే ప్లాంట్ సెక్యూరిటీ బృందం అందిస్తున్న సేవలను అభినందించారు. ఫోరస్ ఫ్యాక్టరీ వారు అగ్ని నివారణ మరియు నియంత్రణ చర్యల్లో కేవలం ప్లాంట్ కు మాత్రమే కాకుండా సమీప గ్రామాల్లో కూడా ఏదైనా అగ్నిప్రమాదం సంభవించినప్పుడు వెంటనే స్పందించి అక్కడ ఎలాంటి ప్రమాదం జరగకుండా అంకితభావంతో పనిచేయాలని చెప్పారు. అనంతరం అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వారికి వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజ్మెంట్, కార్మికులు, ఫైర్ సిబ్బంది లీడింగ్ ఫైర్ ఫైటర్ ఎం శ్రీనివాసరావు, ఫైర్ ఫైటర్ జి శ్రీనివాసరావు, ప్రవీణ్ కుమార్, శివ, వెంకటేశ్వర్లు, రవి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు రంగారెడ్డి జిల్లా, మండలవారీగా, షాద్నగర్ , కేశంపేట, కడ్తాల్, కందుకూరు, కొత్తూరు, తలకొండపల్లి అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆతక్తిగలవారు ఈక్రింది నెంబరుకు సంప్రదించగలరు.
Email ID: crimemirrorts@gmail.com
9393 44 6188

# కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

## సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేశం డిమాండ్

**భువనగిరి, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు, ఆహార భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్నది వ్యవసాయం కానీ, వ్యవసాయం చేస్తున్న రైతులో మెజారిటీ "కౌలు రైతులు" మాత్రం నేటికీ అక్షరాలా "అదృశ్య సాగుదారులు"గానే మిగిలిపోయారు. కౌలు రైతులు నేలతల్లిని నమ్ముకుని చెమటోడుస్తున్నా, ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వారి ఉనికి శూన్యం. 28 నెలల కిందట అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం తన 'ఆరు గ్యారంటీలలో' కౌలు రైతులకు భరోసా ఇస్తామని వాగ్దానం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితి ఏమాత్రం మారకపోవడం విచారకరం. ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా కాంగ్రెస్ పార్టీ కౌలు రైతులకు ఏడాదికి రూ.15 వేలు పెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించింది. ఇది లక్షలాది మంది సాగుదారులలో ఆశలు చిగురింపజేసింది. అయితే, అధికారంలోకి వొచ్చి రెండేళ్లు దాటినా, ఈ పథకం అమలుకు నోచుకోలేదు "కౌలు రైతుల గుర్తింపు" ప్రక్రియ ప్రారంభం కాలేదు.ఒక కౌలు రైతు సాగు చేసే క్రమంలో మూడు ప్రధాన అడ్డంకులను ఎదుర్కొంటున్నాడు..మొదటిది పెట్టుబడి కష్టం:. కౌలు చేసే రైతులు నిరుపేదలే కాబట్టి వాళ్ళకి పెట్టుబడి చాల భారంగా మారుతుంది.రెండవది "ప్రకృతి వైపరీత్యాలు.. అకాల వర్షాలు, కరువు వొచ్చినప్పుడు పంట దెబ్బతినటం, కష్టపడి పంట పండించిన కౌలు రైతుకు



ఆఖరుకు మిగిలేది కన్నీరు, అప్పుల కుప్పే..! మూడవది మార్కెటింగ్ సమస్యలు.. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు పట్టాదారు పాస్ బుక్ అడుగుతోంది. దీనివల్ల కౌలు రైతు తన పంటను దలారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వొస్తోంది.2011 చట్టం ప్రకారం కౌలు రైతులకు కార్డులు ఇవ్వడం వల్ల భూయజమాని హక్కులకు ఎటువంటి భంగం కలగదు. ఇది కేవలం సాగు హక్కును గుర్తించడం మాత్రమేనని చట్టం స్పష్టం చేస్తోంది. గత ప్రభుత్వం ఈ చట్టాన్ని పూర్తిగా పక్కన పెట్టింది, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే దారిలో నడవడం తెలంగాణ వ్యవసాయ రంగానికి గొడ్డలిపెట్టు. కౌలు రైతుల సంక్షేమం కేవలం మానవీయ కోణం మాత్రమే కాదు, అది రాష్ట్ర ఆహార భద్రతతో ముడిపడి ఉన్న అంశం. రైతు భరోసా స్కీమ్ లో భాగంగా 2011 చట్టం ప్రకారం ఎల్ఈసీ కార్డులు పంపిణీ చేయాలి. కౌలు గుర్తింపు కార్డు వల్ల భూమిపై హక్కులు మారవని భూయజమానులకు అవగాహన కల్పించాలి. అవసరమైతే చట్టానికి చిన్నపాటి సవరణలు చేసి వారి భయాందోళనలను తొలగించాలి. కార్డు పొందిన ప్రతి కౌలు రైతుకు బ్యాంకుల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలు అందేలా చూడాలి. సాగు చేసే వారికే పెట్టుబడి సాయం అందాలనే సూత్రాన్ని అమలు చేయాలి. కౌలు రైతులకు ప్రత్యేకంగా రూ.15 వేల సాయాన్ని వెంటనే విడుదల చేయాలి. "అన్నదాత" అని పిలుచుకునే నోటితోనే, వారిని గుర్తింపు లేని కూలీలుగా చూడటం నాగరిక సమాజానికి తగదు. ప్రభుత్వం తన ఆరు గ్యారంటీలను కేవలం కాగితాలకే పరిమితం చేయకుండా, కౌలు రైతులను గుర్తుంచి వారికీ గుర్తింపు కార్డు లు అందజేయాలి 2011 చట్టాన్ని అమలు చేసి, కౌలు రైతును సాగుదారుడిగా గుర్తించడమే ప్రభుత్వం ముందున్న తక్షణ కర్తవ్యం కావున వెంటనే ప్రభుత్వం కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను..



### అలరించిన వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు....

**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** శిల్పారామం మాదాపూర్ లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం శ్రీ నారాయణి నాట్యాలయ గురువు శ్రీ సంతోష్ కుమార్ తమాంగ్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, అలరిపు, సుబ్రమణ్య కౌతం, జతిస్వరం, శబ్దం, పద వర్ణం, శివ స్తుతి, దేవర్ణమా, కమలలోచన, తిల్లాన , మంగళం అంశాలను కళాకారులు అక్షర, అమేయ, అనఘా, హర్షిత, మౌనిక, నిధి, పార్వతి , శ్లోక, భావన, స్తుతి, యామిని, ఉర్విజ, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నాట్య గురువులు డాక్టర్ అరుణ భిక్షు , శ్రీమతి భారతి మరియు శ్రీ మల్లిక్ ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

### ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం




**గండిపేట(క్రైం మిర్రర్):** ఆర్జీఐఏ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాళ్లగూడ రోడులో క్యాబ్ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు, సాధారణ ప్రజల కోసం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జీవో ఎన్ఫోర్స్మెంట్ డేగా నిర్వహించి ట్రాఫిక్ ఉల్లంఘనలు చేసిన వారికి శిక్షలు విధించకుండా రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్, సెల్ఫోన్ డ్రైవింగ్, సీట్ బెల్ట్ ధరించడం, రాంగ్ రూట్, హెల్మట్ ధరించడం వంటి ట్రాఫిక్ నియమాల ఉల్లంఘనలపై అవగాహన కల్పించారు. ప్రజలు గులాబీ పువ్వులు అందజేస్తూ భద్రతతో ప్రయాణించండి--సురక్షితంగా చేరండి అనే సందేశాన్ని అందజేస్తూ వారిని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీఐఏ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రమోద్కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# నిశ్శబ్దంగా విస్తరిస్తున్న లివర్ వ్యాధులు

- ప్రతి 3 మందిలో ఒకరికి ప్రమాదం
- వరల్డ్ లివర్ డే సందర్భంగా నిపుణుల హెచ్చరిక
- యువతలో పెరుగుతున్న ఫ్యాటీ లివర్ సమస్య
- లక్షణాలు లేకుండానే ప్రమాదం, తీవ్ర పరిణామాలు ఉండొచ్చు
- నివారణే ఉత్తమ మార్గం, పరీక్షలు తప్పనిసరి • ట్రాన్స్ప్లాంట్ చివరి మార్గం
- డాక్టర్ సబ్బు సూర్య ప్రకాష్, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ మరియు హెపటాలజిస్ట్



**పటాన్చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 18:** వరల్డ్ లివర్ డే ఏప్రిల్ 19 సందర్భంగా మెడికవర్ హాస్పిటల్స్ దేశంలో వేగంగా పెరుగుతున్న లివర్ వ్యాధులపై ఆందోళన వ్యక్తం చేస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ సందర్భంగా డాక్టర్ సబ్బు సూర్య ప్రకాష్, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ మరియు హెపటాలజిస్ట్ మాట్లాడుతూ... ప్రస్తుతం భారతదేశంలో ప్రతి ముగ్గురిలో ఒకరికి ఫ్యాటీ లివర్ సమస్య ఉండే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా యువతలో ఈ సమస్య పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ ప్రస్తుతం అత్యంత సాధారణ లివర్ వ్యాధిగా మారింది. అధికంగా ప్రాసెస్డ్ ఆహారం తీసుకోవడం, వ్యాయామం లేకపోవడం, ఊబకాయం, మధుమేహం, మద్యం సేవించడం వంటి కారణాలు ఈ వ్యాధికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. అధిక ప్రమాద గుంపుల్లో దీని ప్రబలత 50 శాతం వరకు నమోదవుతోందని చెప్పారు. లివర్ వ్యాధులు ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించవని, చాలా సందర్భాల్లో వ్యాధి తీవ్రమైన దశకు చేరుకున్న తర్వాత మాత్రమే గుర్తించబడుతుందని ఆయన హెచ్చరించారు. నిర్లక్ష్యం చేస్తే ఇది సిరోసిస్, లివర్ ఫెయిల్యూర్ లేదా లివర్ క్యాన్సర్కు దారితీసే ప్రమాదం ఉందన్నారు. అయితే, 70 శాతం కంటే ఎక్కువ లివర్ వ్యాధులను నివారించడం సాధ్యమేనని పేర్కొంటూ, సమతుల్య ఆహారం తీసుకోవడం, రోజూ కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయడం, బరువు నియంత్రణలో ఉంచుకోవడం, మద్యం పూర్తిగా నివారించడం, అవసరం లేని మందులు వాడకపోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రమాదాన్ని ముందుగానే గుర్తించేందుకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, లివర్ ఫంక్షన్ టెస్టులు చేయించుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో లివర్ ట్రాన్స్ప్లాంట్ ప్రాణాలను రక్షించే మార్గమని, అయినప్పటికీ నివారణే ఉత్తమ చికిత్స అని నిపుణులు పేర్కొన్నారు. వరల్డ్ లివర్ డే సందర్భంగా ప్రతి ఒక్కరూ తమ లివర్ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని మెడికవర్ హాస్పిటల్స్ విజ్ఞప్తి చేసింది.

# భౌరంపేట్లో ఘనంగా హిందూ సమ్మేళనం

### ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల సందర్భంగా విశేష స్పందన

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 18 (క్రైమ్ మిర్రర్) :** ఆర్ఎస్ఎస్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శతాబ్ది వేడుకలలో భాగంగా శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ లో హిందూ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా ఉదయ్ మహారాజ్ స్వామీజీ (యోగధారణ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హిందూ ధర్మ ప్రచారకులు బోధన్) హాజరై ధార్మిక విలువలు, సంస్కృతి పరిరక్షణపై సందేశం ఇచ్చారు. మహిళా వక్త గా ఉషా ముదిగొండ (రాష్ట్ర సేవికా సమితి, బర్కత్ పూర, భాగ్ ప్రముకులు, భాగ్యనగర్ ఏబీవీపీ వైస్ ప్రెసిడెంట్) హాజరై యువతలో దేశభక్తి, సేవా భావం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ముఖ్య వక్తగా గాజుల శివశంకర్ ( ఆర్ఎస్ఎస్ ప్రచారకులు, తెలంగాణ ప్రాంతీయ ప్రముకులు) పాల్గొని హిందూ సమాజ ఐక్యతపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు. ఈ




కార్యక్రమం సందర్భంగా భజనలు, దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమానికి మరింత శోభ తీసుకొచ్చారు. గ్రామంలోని వివిధ కాలనీల నుండి వచ్చిన ప్రజలు ఏకమై ఈ సమ్మేళనాన్ని విజయవంతం చేయడం విశేషం.



### ఘనంగా ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్ద కాపర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొన్న ఎంఈఓ సైదా నాయక్ పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం ఉప సర్పంచ్ సైదులు పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### లుకేందర్ రెడ్డి కి సన్మానం



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం పెద్దకాపర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్ గా సుదీర్ఘకాలం పనిచేసే నేడే ఉద్యోగ విరమణ చేస్తున్న బచ్చు లుకేందర్ రెడ్డి సన్మాన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి పాల్గొని ఈ యొక్క పాఠశాలకు ప్రహరి గోడ నిర్మాణానికి త్వరలోనే నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చినటువంటి ఎమ్మెల్సీ గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, కందిమల్ల శిశుపాల్ రెడ్డి మరియు గ్రామ ప్రముఖులు నీలకంఠం లింగస్వామి, చేకూరి గణేష్, నూతి తిరుమలేష్, నీలకంఠం నరేష్, నూతి వెంకటేశం తదితరులు పూలమాల శాలువాతో సన్మానించడం జరిగింది.

### పది సంవత్సరాల పరిష్కారంకానీ మంచినీటి సమస్య పరిష్కరిస్తున్న సర్పంచ్ పాలకవర్గం

**అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు**

**3,4,6 వార్డ్ నాలో కందకం మోరి పనులు పరిశీలిస్తున్న**

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**



**సంస్థాన్ నారాయణపురం, ఏప్రిల్ 18(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కేసారం కాలనీలో పది సంవత్సరాల నుండి పరిష్కారాం కానీ మంచినీటి సమస్యను సర్పంచ్ పట్టించుకోని కొత్త పైప్ లైన్,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్లైన్, 3,4,6 వార్డ్ లలో కందకం మోరి పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి పాలకవర్గం సభ్యులు. ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు సుర పెల్లి వెంకటేష్, పందుల యాదగిరి గౌడ్, సింగం బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ రమేష్ బాబు, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దుల మురళి యాదవ్, మారగోని శంకర్ గౌడ్, ఎండీ అర్షద్, రిపోర్టర్ సింగం కృష్ణ, యువజన కాంగ్రెస్ నాయకులు బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# విద్యతోనే సమాజ మార్పు




## అందోల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

### మంత్రి దామోదర్ రాజనర్సింహా




**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 18:** విద్యే సమాజాన్ని మార్చే శక్తివంతమైన ఆయుధమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. శనివారం అందోల్ నియోజకవర్గంలో నిర్వహించిన సుడిగాలి పర్యటనలో భాగంగా విద్యా అభివృద్ధి, మౌలిక వసతుల పెంపుపై ఆయన దృష్టి సారించారు. శివంపేట పాలిటెక్నిక్ కళాశాలలో న్యూ హాలాండ్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో రూ. 43 లక్షల వ్యయంతో నిర్మించిన మెకానికల్ వర్క్‌షాప్ షెడ్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, విద్యతోనే జీవితాల్లో వెలుగులు నిండుతాయని, అందోల్ నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే పాలిటెక్నిక్, జేఎన్టీయూ ఇంజనీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, వ్యవసాయ, మహిళా కళాశాలలతో పాటు మోడల్, రెసిడెన్షియల్, కస్తూర్బా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. బాలికల భద్రత, వసతుల విషయంలో రాజీ ఉండదని స్పష్టం చేశారు. సిఎస్ఆర్ నిధుల ద్వారా రూ. 10 కోట్లతో విద్యాసంస్థలలో మౌలిక వసతుల మెరుగుదల పనులు చేపడుతున్నట్లు వివరించారు. ఇదిలా ఉండగా, మంత్రి తన పర్యటనలో భాగంగా రూ. 27.76 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. అందోల్‌లో రూ. 1.80 కోట్లతో నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించగా, చెరువు కట్ట వద్ద రూ. 5 కోట్లతో నిర్మించనున్న పర్యాటక రెస్టారెంట్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే రూ. 20 కోట్లతో నిర్మించనున్న ప్రభుత్వ కార్యాలయాల సముదాయం పనులను ప్రారంభించారు. రూ. 53 లక్షలతో నిర్మించిన గ్రంథాలయ భవనం మొదటి అంతస్తును కూడా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని సూచించారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఉన్నత విద్యతో పాటు ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, ప్రిన్సిపాల్ నారాయణ గౌడ్, న్యూ లాండ్ ఫౌండేషన్ ప్రతినిధి డి.వి. రెడ్డి, సర్పంచ్ సంధ్యా రాణి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 18:** ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుండి 26 వరకు నిర్వహించనున్న సంక్షేమ వారోత్సవాలను సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారోత్సవాల అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి రోజు షెడ్యూల్ మేరకు కార్యక్రమాలను నిర్వహించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రజలకు విస్తృతంగా చేర్చాలని సూచించారు. వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం, క్రీడా పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేయాలని సూచించారు. వసతి గృహాల్లో ఉన్న మరమ్మతులను గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, కెరీర్ మార్గదర్శకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేసి అర్హులైన ప్రతి రైతు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, మండలాల ప్రత్యేక అధికారులు, సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. ప్రతి కార్యక్రమం షెడ్యూల్ ప్రకారం అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి కార్యక్రమానికి సంబంధించి ప్రజలకు స్పష్టమైన సమాచారం అందేలా చూడాలని సూచించారు. పేరెంట్స్ మీటింగ్‌లు నిర్వహించి, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, పోషకాహారం, విద్యా అవకాశాలపై తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పాండు, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శివరాంపల్లి అంగన్‌వాడీ కేంద్రానికి రెండు ఫ్యాన్‌ల వితరణ

**గండిపేట(క్రైం మిర్రర్):** సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని భారతీయ జనతా పార్టీ నాయకులు గుడిసె యాదయ్య అన్నారు. శివరాంపల్లి వీకర్‌సెక్షన్ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రానికి వేసవి కాలం సందర్భంగా రెండు ఫ్యాన్లు అందించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా ప్రజలు, ప్రభుత్వాలకు సహకరించాలని ఆయన కోరారు. డాక్టర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దాసరి రమేష్, ది నేషనల్ అంబేద్కర్ సేన రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్‌చార్జీ పంబాల రాజు, శివాజీ పోదుపు సంఘం అధ్యక్షుడు శివకుమార్ సాదు, రాజేంద్రనగర్ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గొడుగు సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## ఆపదలో ఉన్న వ్యక్తికి అండగా నిలిచిన డీసీఎచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్



### ఫిట్స్‌తో కుప్పకూలిన బాధితుడిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి న మానవతా వైద్యుడు

### "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ అనుదీప్ మార్గదర్శం మాకు ఆదర్శం డాక్టర్ రాజశేఖర్ గౌడ్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** నరసింహ స్వామి దేవాలయం సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి ఫిట్స్ కారణంగా అకస్మాత్తుగా కిందపడిపోవడంతో అదే సమయంలో ఆ రోడ్డు మార్గంలో వెళ్తున్న డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ పరిస్థితిని గమనించి వెంటనే స్పందించారు తక్షణమే బాధితుడి వద్దకు చేరుకుని అతని రక్తపోటును పరీక్షించి పరిస్థితి తీవ్రంగా ఉన్నట్లు గుర్తించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ ఆలస్యం చేయకుండా తన సొంత వాహనంలో బాధితుడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడి బాధితుడికి తక్షణమే తగిన మరియు మెరుగైన వైద్య చికిత్స అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఈ ఘటనలో డాక్టర్ రాజశేఖర్ గౌడ్ చూపిన మానవతా దృక్పథం సేవాభావం మరియు సమయస్ఫూర్తి ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ "అరైవ్ అలైవ్" రోడ్ సేఫ్టీ కార్యక్రమం భాగంగా నిన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ ఇచ్చిన విలువైన సూచనలు మరియు మార్గదర్శకాల మాకు ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు.



## అత్తాపూర్‌లో ఈ నెల 26న హిందూ సమ్మేళనం

**గండిపేట(క్రైం మిర్రర్):** అత్తాపూర్‌లో హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని ఈ నెల 26వ తేదీన నిర్వహిస్తున్నట్లు సమితి సభ్యులు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆహ్వాన పత్రికను రాంబాగ్ శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవాయలంలో ఆవిష్కరించారు. ఆహ్వాన పత్రికను ముందుగా స్వామి వారి పాదాల వద్ద ఉంచి వేదమంత్రాలతో పూజ చేసిన తరువాత సమితి అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు ఇలాంటి కార్యక్రమం ఎప్పుడూ జరగలేదన్నారు. అందరం కలిసి కులాలకు, రాజకీయాలకు అతీతంగా పెద్ద ఎత్తున విజయవంతంగా జరపాలన్నారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు, పుర ప్రముఖులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి గుర్తింపు

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్



**గండిపేట(క్రైం మిర్రర్):** కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే వారికి పదవులు లభిస్తాయని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ 127 డివిజన్ మణికొండ మహిళా అధ్యక్షురాలుగా కె.సావిత్రిని నియమిస్తు శనివారం ఆయన నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయాలన్నారు. ప్రజల్లో ఉండే వారికి గుర్తింపు తప్పక లభిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్త లబ్ధిపొందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎంజీఐటీలో ముగిసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం





**గండిపేట(క్రైం మిర్రర్):** ఎంజీఐటీలోని సిలికాన్ సోసైటీ అండ్ ఐఎస్‌టిఈ స్టూడెంట్ ఫారమ్ సహఖారంతో బిటెక్ 2,3 సంవత్సరం ఈసీఈ విద్యార్థుల కోసం శుక్ర, శనివారం డిజిటల్ డిజైన్ యూజీంగ్ విర్లోగ్ హెచ్‌డిఎల్ అనే అంశంపై రెండు రోజుల కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగడంగా హైదరాబాద్‌లోని ఈ--ఇన్‌ఫో చీప్స్ డిజైన్ సెంటర్ డైరెక్టగర్, అధిపతి నాగరాజ్ కె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ భారతదేశంలో వివిఎల్ఎస్ఐ పరిశ్రమ వృద్ధి గురించి ప్రస్తావిస్తూనే వివిఎల్ఎస్ఐ రంగంలో ఉద్యోగ అవకాశాలను పొందడానికి విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలపై ప్రత్యేకంగా దృష్టిసారించారు. వివిఎల్ఎస్ఐ ఈడిఏ సాధనాలపై ఆచరణాత్మక అనుభవాన్ని పొందేందుకు వీలుగా ఈ కార్యక్రమంలో ప్రత్యేక శిక్షణా సెషన్లు కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఈఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ డి.వెంకట్‌రెడ్డి సమన్వయకర్తలు డి.వి.ఎస్.నాగేంద్రకుమార్, ఏ.బాలరాజు, విద్యార్థి సమన్వయ కర్త శ్రీహర్ష తదితరులు పాల్గొన్నారు.

# బస్తీలు, కాలనీలలో మణికొండ బీఆర్ఎస్ నాయకులు పర్యటన

### సమస్యల పరిశీలన



**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం ఈవీవీ కాలనీ, పందెంవాగు స్టార్మ్? వాటర్ డ్రైయిన్, పెద్ద చెరువు వద్ద నిర్మాణ పనులు, నెక్నాంపూర్ చిన్న చెరువు వద్ద సివరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పెద్ద చెరువు డ్రైయిన్ పనులు సాధారణంగా డౌన్ స్టీమ్ నుంచి అప్ స్టీమ్ వైపు ప్రారంభించాలి, అయితే ఇప్పటి వరకు నాలా పనులు ప్రారంభం కాలేదన్నారు. డ్రాయింగ్స్? సిద్ధంగా లేవనే కారణంతో ఆలస్యం జరుగుతుందని అధికారులు తెలుపుతున్నారన్నారు. 2025 ఆగస్టులోనే టెండర్లు పిలిచినప్పుడు ఇప్పటికీ డ్రాయింంగ్స్? సిద్ధం కాకపోవడం విచిత్రంగా ఉందన్నారు. ప్రస్తుతం పందెం వాగు నాలా చెత్తతో నిండిపోయి ఉందన్నారు. సమీప కాలనీల డ్రైయిన్ పైపుల ఔట్లెట్ కంటే నీటి మట్టం ఎత్తులో ఉందన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కామారెడ్డి తరహాలో భారీ వర్షాలు పడితే మణికొండలోని లోతట్టు ప్రాంతాలు ముఖ్యంగా ప్రతిభ స్కూల్ నుంచి ఈవీవీ కాలనీ వరకు తీవ్ర ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇక ఇప్పటి వరకు రానున్న వర్షాకాలంని దృష్టిలో ఉంచుకోని ఎటువంటి ముందస్తు చర్యలు చేపట్టినట్లు దాఖలాలు లేవన్నారు. సాధారణంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత పని గురించి బోర్డుపై వివరాలు ప్రకటించడం జరుగుతుంది కానీ జరుగుతున్న పనులపై ఎక్కడా స్పష్టమైన వివరాలు లేవన్నారు. నెక్నాంపూర్ సర్వే నెంబర్ 20లో ప్రాతిపదిత ఎస్టీపీపనులు ఇంకా ప్రారంభం కానే కాలేదన్నారు. కనీసం మట్టి పని కూడా ప్రారంభించలేదన్నారు. చిన్న చెరువు ఎస్టీపీ పనులపై ఎలాంటి వివరాలు అందుబాటులో లేవన్నారు. పూజా బిల్డర్స్? నిర్మించిన రిటైనింగ్ వాల్ వెలుపల నుంచి ఎస్టిపికి సంబంధించిన పైపులు వేయబడుతున్నాయన్నారు. ఇది బిల్డర్ యొక్క సరిహద్దు అయితే భవిష్యత్తులో నిర్వహణ సమస్యలు వస్తాయన్నారు. ఇది బఫర్ జోన్ అయితే బిల్డర్ భూమి, బఫర్ జోన్ మధ్య స్పష్టమైన విభజన ఉండాలన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు ముఖ్యంగా హైడ్రా అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా వెంటనే పనులు ప్రారంభించి పారదర్శకంగా వివరాలు ప్రకటించి, వర్షాకాలంకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు బాధ్యతతో వ్యవహరించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాం ధూళిపాళ, గుట్టమీది నరేందర్, అందే లక్ష్మణ్‌రావు, షేక్ ఆరీఫ్, యాలాల కిరణ్, భానుచందర్, జైరామ సుమనళిని, రాజేంద్రప్రసాద్, కందాడ ప్రవీణ్, చెరుకూరి బాలాజీ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## యువ శౌర్య సేన ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 10.000 రూపాయలు గొల్లగూడెం యాదయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

### రవీందర్ లంటు యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ , ఏసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత .

### వైస్ ప్రెసిడెంట్ పి.గంగాధర్

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** మనసున్న మహారాజులు ఆదుకోండి చేవెళ్ల మండల పరిధి కమ్మెట గ్రామానికి చెందిన గొల్లగూడెం యాదయ్య కు బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అయినట్టు డాక్టర్లు తెలిపారు. వైద్యం కోసం తన యావదాస్తిని తాకట్టు పెట్టి చూయించుకున్న పూర్తిగా నయం కాకపోవడంతో శంకర్ పల్లి లో నీ యువ శౌర్య సేన ఆర్గనైజేషన్ ను కలవగా వారు కుటుంబానికి 10,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రవీందర్ లంటు యాదవ్, వైస్ ప్రెసిడెంట్ పి.గంగాధర్, జాయింట్ సెక్రెటరీ ఉష,పందు,ఎగ్జిక్యూటివ్ నెంబర్ దత్తు , పర్వేద జగదీష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సన్‌సిటీ నర్సింహ్మాస్వామి దేవాలయ కమాన్ శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి

**గండిపేట(క్రైం మిర్రర్):** దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి అన్నారు. సన్‌సిటీ ప్రాంతంలోని నర్సింహ్మాస్వామి దేవాలయం కమాన్ శంకుస్థాపన కార్యక్రమాన్ని ఆయన చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మాస్వామి దేవాలయ కమిటీ సభ్యులు, కమ్మరి మధుచారి, రాంప్రసాద్, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, కమ్మరి రవి, హరీష్‌గౌడ్, కట్ట విష్ణు, తదితరులు పాల్గొన్నారు.





## మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాల సమస్యలపై అధికారులతో సమావేశం

**గండిపేట(క్రైం మిర్రర్):** మణికొండ, నెక్నాంపూర్ ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై జోనల్ కమిషనర్‌తో సమావేశమైయ్యారు. మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్, మాజీ పార్టీ అధ్యక్షుడు మెరుగు జితేందర్ , మాజీ కౌన్సిలర్లు లక్ష్మినారాయణ, పురుషోత్తం, సీనియర్ నాయకులు యాలాల నరేష్, రాజ్‌భాయ్, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంత నివాసితుల నుంచి వచ్చిన అన్ని సమస్యలను సమగ్రంగా జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. సమస్యల తీవ్రతను గుర్తించి జోనల్ కమిషనర్, సంబంధిత సూపరింటెండింగ్ ఇంజనీర్(ఎస్ఈ)కి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఈవీవీ కాలనీ డ్రైనేజీ సమస్య, అల్కాపూర్ చౌరస్తా వద్ద వర్షాకాలంలో నీటి నిల్వ సమస్య, రోడ్ నెంబర్ 30 తరువాత ఉన్న డార్క్ జోన్లలో స్ట్రీట్ లైటింగ్ సమస్యలను ప్రాధాన్యతగా ప్రస్తావించారు. ప్రాంత అబివృద్ధి పనులు వేగవంతం చేసి ప్రజలకు త్వరితగతిన ఉపశమనం కల్పించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు.

## అత్తాపూర్ ఆర్డీవోకు నెల రోజుల జైలు శిక్ష



**గండిపేట(క్రైం మిర్రర్):** కోర్టు ఆదేశాలను దిక్కరించిన అత్తాపూర్ ఆర్డీవోకు నెల రోజుల జైలు శిక్షను హై కోర్టు విధించింది. రంగారెడ్డి జిల్లా పెద్దషాపూర్‌లో సర్వే నెంబర్ 172--183లలో 74 ఎకరాల సీలింగ్ ల్యాండ్ భూ వివాదంలో కోర్టు ఉత్తర్వులు అమలు చేయలేదని హైకోర్టులో పిటిషన్‌ను యూసువుద్దీన్ వేశారు. విచారణ జరిపి సూచించిన సమయానికి ఉత్తర్వులు జారీ చేయలేదని అత్తాపూర్ ఆర్డీవోకు కోర్టు ధిక్కరణ కింద నెల రోజుల జైలు, రూ.2 వేల జరిమానా విధించింది. జరిమానా చెల్లించకుంటే రెండు వారాల శిక్ష పొడిగించాలని ఆదేశాలు జారీ చేశారు. అప్పీల్‌కు వీలుగా తీర్పు అమలును రెండు వారాలు పిలిపివేశారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మేడేను విజయవంతం చేయండి

### ఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య







**గండిపేట(క్రైం మిర్రర్):** నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలని పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి చంద్రయ్య తెలిపారు . ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సమావేశం శంషాబాద్ పట్టణంలోని కార్యాలయంలో కే రామస్వామి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో చంద్రయ్య పాల్గొని మాట్లాడారు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడూలను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి చంద్రయ్య పిలుపునిచ్చారు . రంగారెడ్డి జిల్లాలో లక్షలాది మంది కార్మికులు ఉన్నారని వారందరి తరఫున ఏఐటీయూసీ పోరాడాలని ఆయన తెలిపారు. ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని పర్వతాలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే రామస్వామి, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి దత్తు నాయక్, జిల్లా కార్యదర్శులు ఎస్ మల్లేష్, వనంపల్లి జైపాల్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు టి నరసింహారెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు నర్రాగిరి సక్రు నాయక్, కే రాజు, బాబురావు, ప్రభాకర్, శివయ్య, రామచంద్రయ్య, జిల్లా సమితి సభ్యులు కాజా పాషా, శంషాబాద్ మండలం ఉపాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు

# అమీన్‌పూర్ ప్రజల ఐక్య పోరాటానికి ఫలితం ఎస్టీపీ తరలింపు నిర్ణయం

**అమీన్పూర్, ఏప్రిల్ 18 (పిడికిలి):** అమీన్పూర్ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమీన్‌పూర్ పీపుల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన భారీ ప్రజా ఉద్యమానికి ఫలితంగా ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు కీలక నిర్ణయం తీసుకోబడింది. నివాస ప్రాంతంలో ఉన్న సెవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను వెంటనే తరలించాలని కోరుతూ అసోసియేషన్ ప్రతినిధులు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. అమీన్పూర్ పరిధిలోని పలు కాలనీల నుంచి సుమారు నాలుగు వేల మందికి పైగా ప్రజలు హాజరై ఎస్టీపీ వల్ల కలుగుతున్న ఆరోగ్య సమస్యలు, దుర్వాసనలు, జీవన అసౌకర్యాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల ఆందోళనలను గమనించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులను ఆదేశిస్తూ నివాస ప్రాంతం నుంచి ఎస్టీపీని తరలించేలా నిర్ణయం తీసుకున్నారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ





తీసుకున్న ఈ నిర్ణయం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు తిరుమల్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజల ఐక్యత, సహకారం వల్లే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను శ్రద్ధగా విన్న ఎమ్మెల్యేకు, తక్షణ చర్యలు తీసుకున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పాండురంగ రెడ్డి, మాజీ వైస్ చైర్మన్



నందారం నరసింహ గౌడ్, కౌన్సిలర్లు ఉపేందర్ రెడ్డి, చంద్రకళ గోపాల్, ఎడ్ల రమేష్‌తో పాటు పలు కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు. అమీన్పూర్ ప్రజల ఆరోగ్యం మరియు జీవన ప్రమాణాల పరిరక్షణలో ఈ నిర్ణయం ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అసోసియేషన్ అభిప్రాయపడింది.

# ఎంజీఐటీలో రిసర్చ్ అవెన్యూ--ఫండింగ్ స్కీమ్స్, ఫండింగ్ ఏజెన్సీస్

**గండిపేట(క్రైం మిర్రర్):** మహాత్మ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో రిసెర్చ్ అవెన్యూ--పెండింగ్ స్కీమ్స్, ఫండింగ్ ఏజెన్సీస్ అనే అంశంపై అతిథి ఉపన్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంజీఐటీ--సీబీఐటీ సమన్వయం కార్యక్రమంలో భాగంగా ఎంజీఐటీ--ఐఐసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో






ఎంజీఐటీ, సీబీఐటీ పరిశోధనా క్లస్టర్ల ఎస్‌పివోసీఎస్ పాల్గొన్నారు. ప్రఖ్యాత వక్తగా ఏఐసీటీఈ డిస్టిన్‌గ్విష్డ్ ప్రొఫెషనల్, ఎన్ఐటీ వరంగ్ ఈసీఈ విభాగ ప్రొఫెసర్ ప్రొఫెషనల్ టి.కిషోర్‌కుమార్ పాల్గొన్నారు. ఆయన యూజీసీ, ఏఐసీటీసీ, డిఎస్‌టి, ఎస్ఈఆర్‌బీ, ఎంహెచ్‌ఆర్‌డి, ఎంఈఐటీవై వంటి ప్రధాన పండింగ్ ఏజెన్సీల గురించి వివరించారు. అలాగే మెజర్ ప్రాజెక్ట్, మైనర్ ప్రాజెక్ట్స్, ఫెలోషిప్స్ వంటి పథకాలపై సమగ్ర అవగాహన కల్పించారు. జీఆర్ఎఫ్, ఎస్ఆర్ఎఫ్ ద్వారా పరిశోధన, పీహెచ్‌డి చేయడానికి లభించే అవకాశాలను వివరించారు. బోధన ముఖ్యమైనదే అయినప్పటికి పరిశోధన అనివార్యమని ఆయన స్పష్టం చేశారు. ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని సూచించారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎంజీఐటీ, సీబీఐటీ మధ్య సంయుక్త పరిశోధన అవసరాన్ని తెలియజేశారు. ఎంజీఐటీలో 15 అంతర్గత ఆర్అండ్‌డి సీడ్ గ్రాంట్ ప్రాజెక్టులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబిఐటి డైరెక్టర్(ఆర్అండ్‌డి) ప్రొఫెసర్ డి.కృష్ణారెడ్డి, ప్రొఫెసర్ టి.వి.రాజినికాంత్, డాక్టర్ కె.సి.సబిత తదితరులు పాల్గొన్నారు.